ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	బోనస్ ద్వారా
	రు. పై	రు
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్తమానాలకు మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12539

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 • వెల 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 135 | విజయవాడ, నవంబరు 17, 1970 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

సిద్ధిపేట ఉపఎన్నికలో తెలంగాణా ప్రజాసమితి ఘనవిజయం

కొత్త కాంగ్రెసు అభ్యర్థిపై శ్రీ మదన్‌మోహన్ 20 వేల ఓటుకుపైగా మెజారిటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 16— సిద్దిపేట నియోజకవర్గంనుంచి శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎ. మదన్ మోహన్ 20 252 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

ఈ ఉపఎన్నికలో శ్రీ మదన్ మోహన్‌కు 31,618, అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. రాజేశ్వరరావుకు 11 వేల 563 కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ పి. గురవరెడ్డికి 7 వేల 891 ఓట్లు లభించాయి.

ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 73 వేల 208 పోలయిన ఓటు 51.7 శాతం. చెల్లని ఓట్లు 1584.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం పోరాడుతున్న ప్రజాసమితి సిద్దిపేట శాసన సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ, అధికార కాంగ్రెసులతో బాడిన సమైక్యవాదులను ఓడించింది.

అధికార కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు వచ్చిన మొత్తం వోట్లకన్న శ్రీ మదన్ మోహన్‌కు 13వ వేలకు పైగా వచ్చాయి.

తెలంగాణా ప్రజా సమితికి అధికార కాంగ్రెసుకు ఎన్నికలలో పోటీపడడం ఇది రెండవసారి. తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో పోటీ పడ్డడం ఇదే ప్రథమం

హైదరాబాదులో పైరవాబాద్ నియోజకవర్గంనుంచి కడిచిన జూన్‌లో శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో 15 వేల ఓట్లకుపైగా మెజారిటీతో సమితి అభ్యర్థి శ్రీ బాగారం కృష్ణారావు ఎన్నికైనారు.

సిద్దిపేట ఉప ఎన్నికలో పాల్గొన్నవారు ఘన విజయంతో, తమ ప్రత్యేక తెలంగాణా కావాలన్న కోర్కె గ్రామీణ ప్రాంతాలలో ప్రబలంగా వున్నదని ప్రజాసమితి నిరూపించుకొన్నది

పైరవాబాద్ ఉపఎన్నికలో 57 శాతం ఓట్లు పడగా నేటి ఎన్నికలో 71 శాతం ఓట్లు పడ్డాయి.

ప్రత్యేకరాష్ట్రం కావాలన్న తమ లక్ష్యానికి ప్రజల సమర్థన వున్నదని నిరూపించుకొనడానికి తెలంగాణా ప్రజాసమితి సిద్దిపేట ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకమైన సమస్యగా పరిగణించింది.

అధికార కాంగ్రెసుకు సిద్దిపేట ఉప ఎన్నికలో కలిగిన ఘోరపరాజయంతో, ఉద్యమాన్ని ప్రధాన మంత్రి కాదనకూలరని, ఈ సమస్యపై ముఖ్యమంత్రి చెన్నారెడ్డి కూడా ప్రధాని లెక్కచేయరని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

శ్రీ జె. రాజారామ్ వాక్యం

ప్రజాసమితి అభ్యర్థికి ఓటు చేసిన ఓటర్లకు అభినందిస్తూ సిద్దిపేట ఉప ఎన్నిక ఫలితం ప్రజాసమితి లక్ష్యం సత్రమమైనదని నిరూపించినట్లు సమితి ఎదానకార్యదర్శి శ్రీ జె రాజారాం అన్నారు

ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పు దృష్టిలో పెటుకొని అయినా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని అన్నారు

లోకంతీరు

"పోస్టుకార్డు పన్నెండు పైసలు చేసే మీరంతా ఉత్తరాలు వ్రాయడం మానేస్తారేమో, అలా వీలు లేదని అందరికీ వ్రాస్తున్నా!"

మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

ఆరవరోజు కూడా కొనసాగింపు

బొంబాయి నవంబరు 16— మహారాష్ట్ర ప్రభుత్వ మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగుల నిరవధిక సమ్మె, పరిష్కారం కోసం కార్మిక నాయకులు, శ్రీమతి వి. వి. గిరి ప్రయత్నించి నప్పటికీ, ఆరవరోజు ఆ సమ్మె కూడా కొనసాగింది.

అంగీకారమైన సూత్రాన్ని కనుగొనే ప్రయత్నంలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎన్. ఫుడ్ నేటి ఉపయం ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌ను కలుసుకున్నారు

సమ్మె పరిష్కారానికి ప్రయత్నించిన శివసేన నాయకుడు బాల్ ఠాకరే సమ్మె పరిష్కారం తక్షణం అవకాశం లేదని చెప్పారు. ఉత్తర బొంబాయిలో దాదరి వద్ద శివాజీ పార్కులో నేటి సాయంత్రం ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన రద్దు చేశారు.

ప్రభుత్వ అస్పత్రులలో సుమారు పాల సప్లయి కేంద్రాలలో సమ్మె వల్ల ఇబ్బంది కలిగింది. నగరంలోని పెక్కు ప్రాంతాలకు నేటి ఉపయం పాలు అందినట్లు వార్తలందాయి

పాలసప్లయి పరిస్థితి మరింత మెరుగుదిలో అయినట్లు ప్రభుత్వ అధికార ప్రకటనలో తెలియజేశారు

ప్రభుత్వ అస్పత్రులు పరిశుభ్రంగా ఉంచడంలో కళాశాలల, పాఠశాలల విద్యార్థులు తోడ్పడ్డారు

రాష్ట్ర సచివాలయంలో అందరూ సమ్మెకు వ్యతిరేకంగా వున్నారు.

శ్రీ తిరుమలరావుకు తీవ్ర అస్వస్థత

న్యూఢిల్లీ నవంబరు 16— లోకసభ అంచనాల కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. తిరుమలరావును తీవ్రమైన గుండెపోటు రావడం వల్ల గంభీరతి ఇక్కడి విల్లింగ్‌డన్ ఆస్పత్రిలో చేర్చారు.

గుండెలో తీవ్రంగా నొప్పిగా ఉందని చెప్పడంతో ఆయనను ఆస్పత్రిలో చేర్చారు

హృద్రోగాల నిపుణుడు ఆర్. కె. కరోలి ఆయనకు వైద్యంచేస్తున్నారు.

డైలీ బస్సుమతి మూసివేత

కలకత్తా, నవంబరు 16 — 57 సంవత్సరాలనుండి వ్యాపించిన "డైలీ బస్సుమతి" నేడు మూసివేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని ఘోరవిపత్తుకు ఇండియా పార్లమెంటు విచారం

తుపాను బాధితులకు ఉభయ సభల సభ్యుల ప్రగాఢ సానుభూతి

ప్రభుత్వం, ప్రజలు ఉదారంగా సహాయపడాలని శ్రీ రామ్‌సుభగ్‌సింగ్ సభ్యులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ నవంబరు 16—

తూర్పు పాకిస్తాన్‌లో సంభవించిన తుపాను, ఉప్పెన మూలంగా అపారమైన ప్రాణ, ధన నష్టం వాటిల్లినందుకు పార్లమెంటు ఉభయసభలు నేడు తీవ్ర విచారాన్ని, విస్మయాన్ని ప్రకటించాయి. బీభత్సానికి గురైన కుటుంబాలకు ప్రభుత్వము, భారత ప్రజలు ఉదారంగా సహాయపడాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఉభయ సభల సభ్యులు తుపాను బాధితులకు తమ సంతాపాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రజలకు తమ సానుభూతిని అందజేయవలసిందిగా లోకసభ స్పీకర్‌ను సభ్యులు కోరారు.

ఇప్పటికి అందిన వివరం ప్రకారము ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పరిస్థితి తెలిసారు. రాష్ట్రానికి కొద్ది రోజులలోగాని సమగ్ర వార్త విచారణ అందదని అన్నారు. అయితే ఇప్పటికి జాతి జాతీయంగా అయిదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించినట్లు, అయితే ఇంకా ఎక్కువ సహాయం భారతదేశం అందించాలన్న సభ్యుల సానుభూతి సందేశాన్ని పాకిస్తాన్ ప్రజలకు అందజేయగలనని స్పీకర్ శ్రీ బిల్లా అన్నారు.

నిక్సన్ సందేశం

తూర్పు పాకిస్తాన్ తుపాను బాధిత ప్రాంతాలకు సహాయం ప్రకటిస్తూ అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌కు సానుభూతి సందేశం ఎంపిన బారనివైట్ హౌస్ ప్రకటించింది.

(మిగతా 3వ పేజీలో)

రాజ్యసభ

పాకిస్తాన్ ప్రజలకు భారత ప్రజలు పూర్తి సహాయ సహకారాలను అందజేస్తారని రాజ్యసభలో శ్రీ కె. కె. షా ప్రకటించారు

సభాధ్యక్షుడు శ్రీ షా వెలువడ్డిన అభిప్రాయాలతో తాము కూడా ఏకీభవిస్తున్నట్లు ఉపాధ్యక్షులు శ్రీ డి. కోటారెడ్డి, శ్రీ లాల్ మహావీర్ (జనసంఘం) శ్రీ బిరేన్ ఘోష్ (మార్క్సిస్టు) అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు వైద్య బృందాన్ని పంపాలని శ్రీ అల్వర్ అలీ (అధికార కాంగ్రెసు) అన్నారు

శ్రీ రామ్‌సుభగ్ సింగ్ విజ్ఞప్తి

ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ రామ్ సుభగ్ సింగ్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వము, ప్రజలు తుపాను బాధితులకు ఉదారంగా ముందుకువచ్చి సహాయాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

మన విభేదాలు ఎన్నైనా, ఈ ఘోర పరిస్థితిలో మనం అంతా సమైక్యంగా నిలవలసిన అవసరం వుందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు.

దేశ విభజన జరిగినప్పటికీ ఈ ఉప ఖండం ప్రజలంతా ఒకజాతివారు. ప్రభుత్వం ద్వారా సభ్యుల సానుభూతి సందేశాన్ని పాకిస్తాన్ ప్రజలకు అందజేయగలనని స్పీకర్ శ్రీ బిల్లా అన్నారు.

"కూచ్ బీహార్ సరిహద్దు ఘటన స్థానికమైనది"

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ చర్యపై పార్లమెంటు ఉభయ సభలలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16—

కొందరు జాతుల కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు వేసిన పాకలు రక్షిణ కేంద్రాలన్న పొరపాటు అవగాహనతోనే కూచ్ బీహార్ ప్రాంతంలోని మెఖ్లీగంజ్ అనే సరిహద్దు పట్టణం సమీపంలోకి తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ కేంద్రీకరించడం జరిగినదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడు లోకసభలో చెప్పారు.

ఆనందమ్ నాయకుడు శ్రీ రాజ్‌పాండు మరొక నలుగురు సభ్యులు కలిసి ప్రతిపాదించిన ఒక కాల్-అటెన్షన్ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటనచేస్తూ ఈ విషయం చెప్పారు.

భారత సరిహద్దుల భద్రత విషయంలో ప్రభుత్వం జాగరూకతతోనే వున్నదని ఆయన తెలిపారు.

ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, సరిహద్దుల పొడవునా ఉద్రిక్తత స్పష్టంగానే పాకిస్తాన్ వైపులో ధామనని తాను భావించలేదని శ్రీ పంత్ అన్నారు. ఇదొక ప్రత్యేక సమస్య అని ఆయన అన్నారు

సరిహద్దులో సైన్యాల కేంద్రీకరణను ఉపసంహరించాలని ఉభయ దేశాలు చెరో కనీసం రెండు సమయాలలో పరిశీలించి అంగీకరించాలని ఆయన చెప్పారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత తొలగింపును ఉభయులూ అంగీకరించారని అన్నారు.

రాజ్యసభలో ప్రస్తావన

ఇదే సమస్యను రాజ్యసభలో కూడా సభ్యులు ప్రస్తావించగా, ఘటన కేవలం స్థానిక స్వభావం కలదని, ఆ విషయమై పాకిస్తాన్ దగ్గర దాటి రావేలేదన్నారు.

అంతకుముందు విడవలసిన అవసరంలేని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ రామనివాస మిర్దా అన్నారు.

మెఖ్లీగంజ్ పట్టణాన్ని తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ ఆక్రమించాలన్న వార్త నిజం కాదని మంత్రి అన్నారు.

మనవైపు సరిహద్దులో వేసిన పాకలు కొందరు స్వీడిష్ మిషనరీలు ఏర్పాటు చేసినవా? అలా అయితే ఇండో-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో విదేశ సంస్థలకు అనుమతిండడంలో ప్రభుత్వం విధానం ఏమిటని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. కె. మెహతా అడిగారు.

దానికి మంత్రి శ్రీ మిర్దా సమాధానమిస్తూ, ఆ ప్రాంతంలో కొంచెకాలి ప్రజల పునరావాసానికై స్వీడిష్ మిషనరీ సంస్థ కృషి చేస్తున్న మాట నిజమేనని అంగీకరించారు. అయితే గ్రౌండ్ రూల్సును ఉల్లంఘించకుండా వచ్చిన బెంగాల్ ప్రభుత్వం పర్యవేక్షణలో ఈ పాకలు వెలిశాయని ఆయన అన్నారు.

ఈ పాకలను పాకిస్తాన్ సైన్యాలు కూల్చివేశాయన్న వాదనను మంత్రి నిరాకరించారు. ఈ పాకలు పూర్తిగా భారత సరిహద్దులోనే వున్నాయన్నారు. సరిహద్దును పాకిస్తాన్ దగ్గర దాటి రావేలేదన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకవిధానం

ప్రభుత్వం స్పష్టీకరించాలని లోకసభలో అనార్య రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లీ నవంబరు 16— సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హిదాయతుల్లా పదవీకాలం ముగిసిన వెంటనే న్యాయమూర్తులందరికన్నా ఎక్కువ సీనియారిటీగల వారిని నియమించే ప్రస్తుత విధానాన్ని కొనసాగించే సమస్యపై ప్రభుత్వం నిర్ణయించదమైన ప్రకటన చేయాలని లోకసభలో స్వతంత్ర పార్టీ నాయకుడు ప్రొఫెసర్ రంగా నేడు కోరారు.

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి తరువాత ఎవరు రావాలని ప్రకటన సభ్యులు వేసిన ప్రశ్నలకు త్రృప్తికరమైన సమాధానం రాలేదని ఆయన ఆరోపించారు.

ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిగా వున్న శ్రీ హిదాయతుల్లా తరువాత ఎవరిని నియమించే విధానాన్ని ఎన్నడు నియమించేది వివరించాలని ఆయన అన్నారు.

కోయంబత్తూరు జిల్లాలోని దాదాపు నలభై మూడువేల ఎకరాల అటవీ భూములను త్వరలోనే భూమిలేని కూలీలకు పంచి పెట్టనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం విచ్ఛిత్తికి ప్రధాని చర్యలు

గట్టిగా ఎదుర్కొనాలని పాత కాంగ్రెసు నాయకులు శ్రీ నిజలింగప్ప, శ్రీ మిశ్రా విజ్ఞప్తి

కల్లకిరి (మైసూరు), నవంబరు 16—

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలకు ప్రధాని శ్రీమతి గాంధి నుంచి ఎదురైన ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తీవ్ర పోరాటాన్ని సాగించవలసిందని ప్రతిపక్షం కాంగ్రెసుకు చెందిన ఇద్దరు అగ్ర నాయకులు నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలను ఎచ్చిన్నం చేయడానికి శ్రీమతి గాంధి తలపెట్టారని దేశాన్ని అమె కమ్యూనిజం వైపు తీసుకెడుతున్నారని ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నిజలింగప్ప రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఆరోపించారు. చిత్రదుర్గ జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు

ఇక్కడ లాల్‌బహదూర్ శాస్త్రి మంటపంలో జరిగిన ఆ మహాసభకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుతం దేశం కూడలిస్థితిలోవద్ద ఉంది. ప్రజాస్వామ్యం, సమతావాదం ఏది కావాలో నిర్ణయించుకోవలసినది ప్రజలని ఆయన చెప్పారు

కేరళలో ఇటీవల జరిగిన మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ కాంగ్రెసు సూత్రాలకు అనుగుణంగా పోటీచేయగా, "అధికారంలోకి రావడానికిగాను కమ్యూనిస్టులతోను మతతత్వ వాదులతో మా ఇందిరా కాంగ్రెసు పొత్తు పెటుకుంది"అని ఆయన చెప్పారు తమ పార్టీ అధికారదాహంతో లేదని ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా దేశ సౌభ్రాతృత్వం కృషి చేయడమే తమ పార్టీ లక్ష్యమని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

దేశంలో విరుద్ధ పరిపాలన తీసుకురావడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలలో అస్థిరత నెలకొల్పడానికి శ్రీమతి గాంధి కృషి సాగిస్తున్నారని ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నిజలింగప్ప రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఆరోపించారు. చిత్రదుర్గ జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ వారు ఈ విషయం చెప్పారు

ఇక్కడ లాల్‌బహదూర్ శాస్త్రి మంటపంలో జరిగిన ఆ మహాసభకు శ్రీ నిజలింగప్ప ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుతం దేశం కూడలిస్థితిలోవద్ద ఉంది. ప్రజాస్వామ్యం, సమతావాదం ఏది కావాలో నిర్ణయించుకోవలసినది ప్రజలని ఆయన చెప్పారు

కేరళలో ఇటీవల జరిగిన మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ కాంగ్రెసు సూత్రాలకు అనుగుణంగా పోటీచేయగా, "అధికారంలోకి రావడానికిగాను కమ్యూనిస్టులతోను మతతత్వ వాదులతో మా ఇందిరా కాంగ్రెసు పొత్తు పెటుకుంది"అని ఆయన చెప్పారు తమ పార్టీ అధికారదాహంతో లేదని ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా దేశ సౌభ్రాతృత్వం కృషి చేయడమే తమ పార్టీ లక్ష్యమని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మైసూరు రాష్ట్రానికి "కర్నాటక" అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆ పనిలో ఒక తీర్మానాన్ని అమోదించారు మహాసభకు హాజరైన పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ఇళ్ళూర్ నాగప్ప ఆల్వా కూడా ఉన్నారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం సమయంలోను, కావేరీ నదీజలాల వివాదం సమయంలోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఖండిస్తూ మహాసభలో మరో తీర్మానంచేశారు.

శ్రీ నాగప్ప ఆల్వా అధ్యక్షతన మహాసభకు సుమారు రెండు వేలమంది ప్రతినిధులు హాజరయారు.

అందర్నీ కవ్విస్తూ నవ్విస్తున్న చిత్రం!





1970 నవంబర్ 17 మంగళవారం
శ్రీ సాధారణనామసంవత్సరం కార్తీక మాస పంచమి
తిథి: ఉ॥ 10-06 అర్ధరా॥ 12-05
నక్షత్రం రా॥ 12-51 మంచి 2-33 వరకు

1970 నవంబర్ 18 బుధవారం
శ్రీ సాధారణనామసంవత్సరం కార్తీక మాస పంచమి
తిథి: ఉ॥ 11-13 వున్నవుకు: వా॥ 1-47
నక్షత్రం రా॥ 10-35 మంచి 12-21 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

హెచ్చరిక

హిందూ మహాసముద్రం అగ్రరాజ్యాల రాజకీయ చదరంగంలో పావు కానున్నదా?

హిందూ మహాసముద్రంలో తమ తమ నౌకాబలాలను పటిష్టం చేసుకొనడానికి బ్రిటన్, రష్యా, అమెరికాలు తాజాగా చేస్తున్న ప్రయత్నాలను చూస్తే, ఈ అనుమానం కలగడం సహజం

తన నౌకాబలాన్ని త్వరలోనే హిందూ మహాసముద్రం ప్రాంతం నుంచి పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్టు కొంతకాలం క్రితం బ్రిటన్ ప్రకటించింది హిందూమహాసముద్ర ప్రాంతాన్ని బ్రిటన్ ఖాళీచేస్తే ఏర్పడే "శూన్యత" తిరిగి ఏ విధంగా పూరించబడుతుందని అప్పటినుంచి ఊహాగానాలు జరుగుతూనే వున్నాయి ఈ స్థానాన్ని ఆక్రమించడానికి రష్యా ప్రయత్నిస్తున్నట్టు ఇటీవల తరచుగా వార్తలు వస్తున్నాయి.

ఈ స్థానాన్ని రష్యా ఆక్రమిస్తే, యుద్ధ తంత్రరీత్యా హిందూ మహాసముద్ర ప్రాంతంలో తమ పరిస్థితి దురాలం కాగలదన్న భయాందోళనలు ఇటీవల బ్రిటన్, అమెరికా లను హెచ్చుగా పీడిస్తున్నట్టు కానవస్తున్నది. అందువల్లనే, హిందూ మహాసముద్రంలోని డైగోగార్షియా దీవిని తమకు బలీయమైన నౌకా స్థావరంగా రూపొందించాలని బ్రిటన్, అమెరికాలు ఆలోచిస్తున్నట్టు నిన్న లండన్ నుంచి ఒక వార్త వచ్చింది ఈ దీవిని పటిష్టమైన నౌకా సావరంగా నిర్మించాలన్న పథకం 1962 లోనే రూపొందినా, దాన్ని అప్పట్లో విరమించుకొనడం జరిగింది ఇప్పుడు ఈ పథకాన్ని తిరిగి మళ్లజరిపాలనే నిర్ణయానికి బ్రిటన్, అమెరికాలు రావడానికి, హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని పెంపొందించుకొనడానికి సోవియెట్ రష్యా ఇటీవల తీవ్రంగా ప్రయత్నిస్తూ వుండడమే కారణమని ఈ వార్తలు సూచిస్తున్నాయి

నిన్ననే "గార్డియన్" పత్రికలో ఒక పాకిస్తానీ రాజకీయ పరిశీలకుడు వ్రాసిన వ్యాసాన్ని పరిశీలిస్తే, బ్రిటన్, అమెరికాల భయాందోళనలు నిర్హేతుకమైనవి కావని స్పష్టపడుతుంది. హిందూ మహాసముద్రంలో రష్యా తన నౌకాబలాన్ని పెంచుకుంటున్నదని, అక్కడ తన నౌకలకు "సర్వీసింగ్ కేంద్రం"గా ఉపయోగించుకొనడానికి కరాచీకి పశ్చిమంగా వున్న గవాదర్ అనేచోట నౌకా స్థావరాన్ని నిర్మించడానికి సోవియెట్ రష్యా పాకిస్తాన్‌తో రహస్య ఒప్పందం చేసుకున్నదని ఈ పరిశీలకుడు వెల్లడిస్తున్నాడు

ఇంతేకాక ఆఫ్ఘనిస్తాన్ గుండా బెలూచిస్తాన్ రాజధాని క్వెట్టా వరకు రష్యా భూమార్గాన్ని కూడా నిర్మించిందని, దీన్ని గవాదర్ వరకు విస్తరించితే, అప్పుడు హిందూ మహాసముద్రం వరకు రష్యాకు భూమార్గం కూడా ఏర్పడి, "పీటర్ ది గ్రేట్" నాటినుంచి రష్యన్ పాలకులు కంటున్న కలలు ఫలించగలవని కూడా ఈ పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇటీవల ఆకస్మికంగా పాకిస్తాన్‌పట్ల రష్యాకు కలిగిన అవ్యాజానురాగానికి కారణాలు ఏమై వుంటాయని మనం అనేకరకాలుగా తర్కించుకొనడం జరుగుతున్నది తన సైనిక తంత్రరీత్యా పాకిస్తాన్‌తో ప్రయోజనాలు కలవు కనుకనే దాన్ని బుజ్జగించడానికి, తన బుట్టలో వేసుకొనడానికి ఆయుధ, తదితర సహాయం ద్వారా రష్యా ప్రయత్నిస్తున్నదని ఇప్పుడు అనుకోవలసివస్తున్నది. కాగా, పాకిస్తాన్ రష్యా రాజకీయ చదరంగంలో పాచికకానదనిపైనా అది ఈ రెండు దేశాల ఎరగ పడరాదని అమెరికా కాపత్రయపడుతూ మూడు దేశాలు కూడా దానికి విపరీతంగా ఆయుధ సహాయం చేస్తున్నాయి

ఇది అత్యంత విచిత్రమైన — విపరీతమైన — ప్రమాదకరమైన పరిస్థితి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో అగ్రరాజ్యాలు అదే రాజకీయ చదరంగంలో పాకిస్తాన్ పాచిక కావడం భారత ఉపఖండం భద్రతకే—భవిష్యత్తుకే—ముప్పు. ఇండియాపై అగ్రహంతోనో, లేక అగ్రరాజ్యం దయా దక్షిణ్యాలతో తాను ఒక్కసారిగా బలీయమైన సైనిక రాజ్యం కావచ్చునన్న దురాశతోనో పాకిస్తాన్ వాటికి నౌకాస్థావరాలను భూమార్గాలను ఇస్తే, తుదకు దీని దుష్ఫలితాలు పాకిస్తాన్‌కు మాత్రమే పరిమితం కావు. ఈ విషయాన్ని ఇండియా ప్రభుత్వం, ప్రజలు—పాకిస్తాన్ ప్రజలు కూడా—ఒక కంట కనిపెట్టి వుండడం అవసరం.

చందమండలం మీద లూనా-17 దిగే ప్రదేశం

సరికొత్తది కాగలదని జర్మనీ నిపుణుని జోస్యం

బోచుమ్, నవంబర్ 16— సోవియెట్ యూనియన్ ప్రయోగించిన లూనా-17 రోదసీ నౌక చంద్రమండలం మీద దిగే రోజు సరికొత్తది కాగలదని అది లూనా-16, లూనా-18 రోదసీ నౌకలు ప్రవేశించిన ప్రదేశాలకు పూర్తి భిన్నమైనదిగా వుండగలదని విన్న ఇక్కడి బోచుమ్ పరిశోధనాలయం డైరెక్టరు శ్రీ హెయిన్ కామిన్‌స్కీ చెప్పాడు.

ఈ కొత్త లూనా నౌకనుంచి అందుతున్న రేడియో సంకేతాలు చాల స్పష్టంగా వున్నాయని అంటే ఈ రోదసీనౌకలో అమర్చిన అన్ని యంత్రాలు సక్రమంగా పని చేస్తున్నట్టుగా కాని తప్పనిసి వుంటుందని అతను తెలిపాడు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వ్యయాలు

రిజర్వు బ్యాంకి పరిశీలనలో వెల్లడైన విశేషాలు

హైదరాబాద్, నవంబర్ 16—దేశంలో 1970-71 సంవత్సరంలో మిగులు బడ్జెటు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ఒక్కటే మిగిలిన రాష్ట్రాలన్నీ 60 లక్షల నుంచి 37.5 కోట్ల రూపాయల వరకు తరుగు బడ్జెట్లను ప్రవేశపెట్టాయి

ఈ సంవత్సరం లోటుబడులను రిజర్వు బ్యాంకు బోర్డు యామోదించినట్లు అనధికారికమైన సమాచారం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వివరాలు తెలియవచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చిన 124.67 కోట్ల రూపాయల మొత్తం ఆదాయం, మహారాష్ట్ర అమ్మకం పన్ను ద్వారా వచ్చిన ఆదాయంకంటే తక్కువ. మహారాష్ట్రకు అమ్మకం పన్ను ద్వారా 130.80 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది కాని భూమిశిస్తుద్వారా వచ్చే ఆదాయం మినహా అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ.

దేశం మొత్తం మీద భూమి శిస్తు ద్వారా వచ్చే ఆదాయంలో దాదాపు అయిదింట ఒకవంతు ఆంధ్రప్రదేశ్‌లనే వస్తుంది. భూమి శిస్తుద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 21.21 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. భారీ వాహనాల పన్నుల ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవది. తమిళనాడుకు ప్రతిపాదనం అయితే, రాష్ట్ర ఎక్సైజ్ సుంకం ద్వారా ఆదాయం ఎక్కువ వచ్చే వాటిలో ఆంధ్రప్రదేశ్ మొదటిది. ఆంధ్రప్రదేశ్‌లో 31.32 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశారు ఆ తరువాత ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు వస్తాయి

పన్నుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అయిదవ స్థానంలో వుంది. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే మొత్తం ఆదాయంలో 50 శాతానికి పైగా పన్నుల రూపంలో వస్తుంది. దేశం మొత్తంగా పన్నుల ద్వారా వచ్చే సగటు ఆదాయం మొత్తం ఆదాయంలో సగంకంటే తక్కువ మాత్రమే.

అభివృద్ధి కార్యక్రమాలకు ఒకేఅంశపు ఖర్చుపెట్టే విషయం (స్థానిక సంస్థలకిచ్చే గ్రాంట్లు మినహా) ఆంధ్రప్రదేశ్‌లో పన్నుకు ఎక్కువ కాని, మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు చేసే వ్యయం విషయంలో ఆంధ్రప్రదేశ్ పన్నెండవ స్థానంలో ఉంది. అభివృద్ధి పథకాల విషయంకంటే ఇది తక్కువ కాని, వైద్యం, ఆరోగ్యం శాఖలకు చేసే వ్యయంలో మాత్రం దేశంలో మూడవ స్థానంలో ఉంది.

ఇరిగేషన్ విషయంలో దాదాపు ఉన్నప్పటికీ, రోడ్లు భవనాలు, మంచినీటి సౌకర్యాలకు చేసే వ్యయం విషయంలో అతి తక్కువ స్థానంలో ఉంది. మొత్తంమీద అభివృద్ధి కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్‌లో చేసే వ్యయం చాలా తక్కువ

కాని అభివృద్ధేతర కార్యక్రమాలకు చేసే వ్యయం శాతం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువ.

విశ్వమానవ సౌభ్రాత్ర సందేశాన్ని ప్రబోధించిన

గురునానక్ జీవితంలోని కొన్ని ముఖ్య ఘటాలు

[ప్రస్తుతం దేశంలో గురునానక్ జయంత్యుత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆయన జీవిత విశేషాలను సంగ్రహంగా వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము —ఎడిటర్]



సిక్కు మతమును స్థాపించి, హిందూ ముస్లిముల సఖ్యతకు పాటుపడి ఏకయాన్ని పాదించి, "దేవుడొక్కడే మానవులందరు ఒకే రక్తాన్ని పంచుకొని పుట్టినవారు" అన్న ప్రసిద్ధి వచనాలు పదవాలను బలపరిచిన గురునానక్ 501 వ జయంతి ఉత్సవాలను దేశమంతటా భక్తులకాక హిందువులు కూడా జరుపుకుంటున్నారు. తన అఖండ కృషివల్ల హిందూ ముస్లిముల సఖ్యతకు పాటుపడి ఏకయాన్ని పాదించిన ఆయనను హిందువులు "గురువు"గాను, ముస్లిములు "పీర్"గాను ఎరిగివుంటే కొనియాడుతున్నారు.

నానక్ జన్మస్థలం "తాల్వండి". ప్రస్తుతం ఈ గ్రామం వేదు 'నానకానా". పశ్చిమ పాకిస్తాన్ లోని షేఖూపా జిల్లాలో ఈ గ్రామం వుంది జనవరి జనకుడైన మెహతా కలరాయ్. మాతా త్రిపాలికు ఆయన 1469లో జన్మించాడు. తల్లిదండ్రులు చిరువుడ ఆ గ్రామంలో గొప్పవారు కుటుంబీకులని, తెలివిగలవారని వారికి పేరుకాడు. నానక్ జన్మించిన కొద్ది కాలానికే ఒక జ్యోతిష్కుడు ఆ బాలుని చూచి, "ఇతడు కీర్తి వంతుడు కాగలడు ఇతని కీర్తి దేశం నలుమూలల వ్యాపించగలదు" దని తనకు కాబోయే చెప్పాడట

చిరుత పాయంలోనే తత్వచింతన

నానక్ చిన్నతనంనుంచి తల్లిదండ్రులకు ఒక పెద్ద సమస్యగా తయారయ్యాడు. ఎందువల్లనంటే ఎల్లప్పుడు మత సంబంధమైన ఏదో ఒక గ్రంథం ఏకాంతంగా కూర్చొని చదువుకొనేవాడు దైవసంబంధిత తర్కాలవల్ల ఆకర్షితుడై ఏదో చింతనలో మునిగి కుమారుని చూచి తల్లిదండ్రులు వ్యాకులం చెందేవారట. పుత్రుని పవర్తన ఏ చెడు మార్గానికి దారి తీస్తుందో అనికూడా భయపడేవారట కుమారుని దారిలో తీసుకువచ్చేవారికి వారు సుల్తాన్‌పూర్‌లో వున్న దగ్గరి బంధువుల ఇంటికి అతనిని పంపారు.

ప్రదేశం మార్చువల్ల అతనిలో మార్పు వస్తుందని వారి అభిప్రాయం వారు భావించినట్లే బంధువుల ఆలనాపాలనలో కొత్త మార్పును పొంది, పెరిగి పెద్దవాడైన నానక్‌కు 19 వ యేట వివాహం జరిగింది నానక్ దంపతులకు ఇద్దరు పుత్రులు కలిగారు.

ఉన్నట్టుండి ఒకనాడు తన అత్మ తనను అడిగినట్టు అనిపించింది నానక్ సర్వస్వాన్ని విడిచి ఎవరికీ చెప్పకుండా అడవులకు వెళ్ళిపోయాడు. అడవిలో కొన్నాళ్ళు తదేక తపస్సులో గడిపాడు జ్ఞానోదయమైన తర్వాత తన వ్యక్తిగతానికి మరలి వచ్చాడు తాను చూసిన ప్రతి విషయంలోను మార్పు కనిపించింది. మతకలహాలు పనీ వ్యామోహం, స్వార్థం బాగా అలముకొన్న ప్రజలే ఎటు చూసినా కానవచ్చారు.

సిక్కు మత స్థాపన

అట్టి కలుషిత వాతావరణం తీవ్రం కాకూడదన్న దృక్పథంతో హిందూ-ముస్లిముల సఖ్యతకు, సౌభ్రాతృత్వానికి పూనుకొన్నాడు. ఏ మతం ఇతర మతాలతో వివాదపడక యుద్ధ విషాన కలిగివుండక, ప్రేమ, సోదరభావం దయ శాంతితత్వం కలిగి వుండవలె నని సిద్ధాంతంతో సిక్కు మతాన్ని స్థాపించి దాని ప్రచారానికై కాశ్మీరమంచి కన్యాకుమారి వరకు కాశీ అయోధ్య, ఉర్కి-వంటిచోటా లను సందర్శించాడు. అమూల్య సందేశాలతో కూడిన తన మంత్రంలో సిక్కుమందిని అనుచరులుగా చేర్చించాడు ఆయన బోధనలు 'ఆది గ్రంథం' లో పొందుపరచబడి వున్నవి.

తన జీవిత లక్ష్యాలైన హిందూ-ముస్లిముల సఖ్యత, పోరాడ్రప్రేమ కొటి మానవుల శాంతి సుఖాలకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడు.

ఇలా సిక్కు మతాన్ని దేశంలో వ్యాపింపజేసి గురునానక్ అఖండ కీర్తి నార్జించి 1538 లో దివంగతుడైనాడు. ఏ పద్ధతిని అంత్యక్రియలు చేయాలని హిందూ-ముస్లిములు తగవులాడుకుంటుండగా, ఆయన దేహం అదృశ్యమైనదట. మృతదేహానికి కన్నబడివున్న వస్త్రాన్ని హిందూ-మహమ్మదీయులు ఇరువురు చెరిసగం పంచుకొని హిందువులు వారి పద్ధతిలో దహనక్రియలు మహమ్మదీయులు వారి పద్ధతి ప్రకారం భూ స్థాపనం చేశారు.

—బి. ఎ. నారాయణ

ఉక్కు ఉత్పత్తిలో ప్రయివేట్ రంగానికి అనుమతి

రాజ్యసభలో మంత్రి శ్రీ భగత్ ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 16— పారిశ్రామిక విధాన తీర్మానాన్ని అతిక్రమించి ఉక్కు ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం ప్రయివేట్ రంగాన్ని "దాటుగా ప్రవేశ పెడుతున్న" దన్న ఆరోపణను ఉక్కు శాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు రాజ్యసభలో ఖండించారు.

ఈ ఆరోపణను అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ చేశారు. స్వాంతి ఇనుము ఉత్పత్తికి గోదావరి ప్రయివేట్ సంస్థకు లైసెన్సు ఇవ్వడం ఉక్కు ఉత్పత్తిలో ప్రయివేట్ రంగాన్ని దాటుగా ప్రవేశపెడతమేనని శ్రీ కృష్ణకాంత్ ఆరోపించారు.

ఆ ఆరోపణను ఖండిస్తూ శ్రీ భగత్ స్వాంతి ఇనుము ఉత్పత్తికి మాత్రమే పరిమితిచేస్తూ లైసెన్సు ఇవ్వడం జరిగిందని, కడ్డీల ఉత్పత్తికి అనుమతి ఇవ్వలేదని ఈ రోజున ధృవపరిచి ఉంచుకొనాలని ఆయన వివరించారు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పత్తి 20 లక్షల టన్నులకు పెంచుతుందని, అయితే, ఫ్యాక్టరీ స్థల విస్తీర్ణం ఇంకా జరగలేదని శ్రీ కె. వి. సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు ఉక్కు మంత్రి శ్రీ మనీభాయ్ పటేల్ తెలియజేశారు.

ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలలో ఉక్కు ఉత్పత్తి అగ్గరల వల్ల వివిధ పార్టీలకు చెందిన సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎంపకం విధానాన్ని కొంతమంది సభ్యులు విమర్శించి, ఆ విషయంపై ప్రత్యేక తర్కానికి అవకాశం యివ్వాలని కోరారు.

ఈ విషయం కొద్దికాలం తర్వాత ఒక తీర్మానానికి లోబడే అనుమతించడం జరిగిందని, అందువల్ల ఈ విషయంపై తర్కానికి వ్యవధి వున్నదీ లేదీ ప్రభుత్వం చెప్పవలసి వుందని చైర్మన్ శ్రీ జి. ఎస్. పాఠక్ చెప్పారు

ఆర్. టి. సి, డిపో మేనేజర్ల మహాసభ

ముఖ్యమంత్రి చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 16— ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి డిపో మేనేజర్ల మహాసభను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 18 వ తేదీన ప్రారంభిస్తారు.

ట్రాన్స్‌పోర్టు మంత్రి డాక్టరు ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య మహాసభకు అధ్యక్షత వహిస్తారు

1965 లో ఆర్. టి. సి ఏర్పడిన తరువాత డిపో మేనేజర్ మహాసభ జరగడం ఇదే ప్రథమం. కార్పొరేషన్‌లో ప్రవేశపెడబడిన వికేంద్రీకరణ విధానం, డిపో మేనేజర్లను ఎదుర్కొనే వివిధ సమస్యలను గురించి మహాసభలో చర్చిస్తారు.

అడ్మినిస్ట్రేటివ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ఏ రావు ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ గుప్తదాస్ డిపో మేనేజర్ల సమస్యలను ప్రస్తావిస్తారు.

మందుల కంపెనీల వద్ద ఆరు లక్షల సేకరణ

లోకసభలో డాక్టర్ త్రిగుణసేన్‌పై ప్రతిపక్ష సభ్యుని ఆరోపణ: విచారణకు మంత్రి సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబరు 16— మందుల ఉత్పత్తిదారులనుంచి పార్టీ నిధులకోసం కలకత్తా పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ ఆరు లక్షల రూపాయలు వసూలుచేసినట్టు ఆరోపణ చేయడంతో నేడు లోకసభలో కొద్దిపాటి గందరగోళం జరిగింది.

శ్రీ జ్యోతిర్మయిబసు ఆ ఆరోపణ చేయగానే మంత్రి డాక్టర్ సేన్ లేచి ఆ విషయంపై విచారణకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్‌ను కోరారు "ఆ ఆరోపణ తప్పుడుదని రుజువైతే ఆయన (శ్రీ బసు) రాజీనామా యివ్వాలి. ఆ ఆరోపణ వాస్తవమని రుజువైతే నేను రాజీనామా యిస్తాను" అని డాక్టర్ సేన్ వివరాలు చేసినప్పుడు అధికార కాంగ్రెసు సభ్యులు అల్లరిపెట్టడమూ హర్షధ్వానాలు చేశారు.

మందుల ఉత్పత్తిదారుల నుంచి కాంగ్రెసు మంత్రులు ధనం వసూలు చేస్తున్నట్టు నమ్మశక్యమైన వరాల ద్వారా తనకు తెలిసిందని శ్రీ బసు చెప్పారు.

ప్రారంభంలోనే తన ముందు తీర్మానం ఏమీలేదని, "ఆరోపణం ప్రాతిపదికమైతే పరిశీలిస్తానని శ్రీ ధిల్లాన్ చెప్పారు

తీవ్రమైన ఆ ఆరోపణ పరిశీలనకు పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ వాజ్‌పాయ్‌కు మహా పెక్కుమంది సభ్యులు కోరారు.

కలకత్తాలోని మందుల ఉత్పత్తి దారుల నుంచి ఆరు లక్షల రూపాయలు వసూలు చేసినట్టు మంత్రిపై తీవ్రమైన ఆరోపణ చేయడం జరిగిందని శ్రీ పాయ్ వాదించారు. ఆ ఆరోపణను వివాదాస్పదం చేసి, విచారణకు సిద్ధమని మొదటిసారిగా మంత్రి ప్రకటించడంవల్ల హర్షం వెలిబుచ్చి, ఆ విషయాన్ని విచారణకు పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని స్పీకరును ఆయన కోరారు. "లేకపోయినట్లయితే మన విధులను సక్రమంగా నిర్వహించినట్టు కాదు" అని అన్నారు.

డాక్టర్ సేన్: శ్రీ బసు నా పేరు రెండు సార్లు ప్రస్తావించారు. ఏ పాటి చిన్నమొత్తం తీసుకున్నట్టు రుజువైతే నేను రాజీనామా యిస్తాను. వాస్తవం కాకపోతే ఆయన రాజీనామా యివ్వాలి.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ మాట్లాడుతూ, ఒక సభ్యునిపైగాని, మంత్రిపైగాని తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని విచారించడానికి పార్లమెంటరీ కమిటీకి నివేదించే సంప్రదాయం వుందని చెప్పారు.

రాజకీయ పార్టీలకు విరాళాలు యివ్వడాన్ని చట్టం ద్వారా అరికట్టడం జరిగిందని, కాని, రాజకీయ పార్టీలకు యిచ్చేది గుప్త భవమని శ్రీ బెనర్జీ చెప్పారు.

విచారణ తరువాత ఆరోపణలు అవాస్తవమైనవని రుజువు అయినప్పుడు, ఆ ఆరోపణలు చేసిన సభ్యులు క్షమాపణ చెప్పవలసి ఉందని అంటువల్ల, ప్రజలలో నైతిక శక్తి పెరుగుతుందని శ్రీ బెనర్జీ అన్నారు.

ఆరోపణ చేయడంలో శ్రీ బసు అనుసరించిన విధానంవల్ల శ్రీ రణధీర్ సింగ్ అయ్యంగారు తెలియజేశారు సభలో "బాధ్యతా రహితమైన ఆరోపణలు" తీసుకొంటియ్యకూడదు.

విశాఖపట్నంలో జింక్ శుద్ధి కర్మాగార స్థాపన

కేంద్రం నిర్ణయంపై లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16— విశాఖపట్నంలో మొత్తం 21.4 కోట్ల రూపాయల పెట్టుబడితో పబ్లిక్ రంగంలో జింక్ శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు నేడు లోకసభలో గమనం. లోహాల శాఖ సహాయమంత్రి శ్రీ వీరరాజ్ సింగ్ ప్రకటించారు.

శ్రీ ఎస్ ఆర్. దామోదరన్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ కర్మాగారంలో సాలుకు 30,000 టన్నుల జింక్ ఉత్పత్తి కాగలదని, అంతే కాకుండా 45,040 టన్నుల సల్ఫ్యూరిక్ యాసిడ్, 114.7 టన్నుల కాడియం రజనం, 2,130 టన్నుల అతి శుద్ధమైన సీసం, 1,500 టన్నుల తుక్కు కూడా దగుతాయని ఆయన చెప్పారు

దేశంలో ప్రస్తుతం వినియోగిస్తున్న జింక్ శుద్ధి కర్మాగారాల నుంచి పట్టుకొనే మిగిలినవరకును (ప్రస్తుతం ఇది వ్యర్థ అవుతున్నది) ఉపయోగించడంతోపాటు విశాఖపట్నం కర్మాగారానికి దేశీయమంచి దిగుమతుల ప్రాతిపదికపై గ్రేడ్ కాన్సెంట్రేట్స్‌ను దిగుమతి చేసుకొనడానికి చేయవలసి ఏర్పాట్లకు తుది రూపు యివ్వవలసి వుందని ఆయన చెప్పారు.

కోటిపల్లివద్ద లాంచీ ప్రమాదం: ఒకని మృతి

రాజమండ్రి, నవంబరు 16— నిన్న కోటిపల్లివద్ద గోదావరిలో సంభవించిన లాంచీ ప్రమాదంలో ఒకరు మరణించారు. ప్రమాదం జరిగిన సమయంలో లాంచీలో దాదాపు ఎనభై మంది ప్రయాణీకులు వున్నట్టు అధికారులు తెలియచేశారు.

సిరియాలో కొందరి నాయకుల విడుదల

దమాస్కస్‌లో ప్రదర్శనలపై భద్రతాదళాల లాఠీఛార్జి

బీరూట్, నవంబరు 16— ఇంతకు ముందు సిరియాలో పొలంపక్షమైన బాత్ పార్టీ అతివాది నాయకులు నూరుద్దీన్ అల్ అటాసీకి అధికారం అప్పగించాలని కోరుతూ దమాస్కస్‌లో నిన్న ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు, కార్మికులు రైతులను చెదరగొట్టేందుకు భద్రతాదళాలు లాఠీలు ప్రయోగించాయి. గాలిలోకి తుపాకులు పేల్చాయి.

అటాసీ ప్రధానత్వం, తిరుగుబాటుచేసి అధికారంలోకి వచ్చిన మితవాద జనరల్ హఫీజ్ అస్సాద్ అధ్యక్షత వహించిన గృహ నిర్బంధంలో వున్నాడు.

"సైనికులు పాలన అంతం కావాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు. సెక్యూరిటీ దళాలు అనేకమంది ముఖ్య నాయకులను అరెస్టు చేశాయి

ఇది ఇలా వుండగా అస్సాద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మరికొందరు నినాదాలిస్తూ ప్రదర్శన జరిపారు.

నాయకుల విడుదల

తిరుగుబాటు చేసి అధికారాన్ని హస్తగతం చేసుకొనే సందర్భంగా రక్షణమంత్రి అస్సాద్ అరెస్టు చేసిన బాత్ పార్టీ నాయకులలో ముగ్గురు అతివాదులను మినహా మిగిలిన వారందరినీ విడిచిపెట్టారు

గృహ నిర్బంధంలోనున్న ప్రెసిడెంట్ అటాసీని విడుదల చేశారు.

ఇంకా నిర్బంధంలో వున్నవారిలో పాత సహాయ కార్యదర్శి హాలాకీద్, మరొక ఇద్దరు నాయకులు వున్నారు

బాత్ పార్టీ నాయకత్వం ప్రకటన

బాత్ పార్టీ, అంతర్జాతీయ నాయకత్వం నిన్న ఒక ప్రకటన చేస్తూ, పౌర నాయకత్వంపై జనరల్ అస్సాద్ దాడి, సిరియాను మిగతా అరబ్ ప్రపంచాన్ని సామ్యవాద పెత్తనం క్రిందకు తీసుకుపోవడానికి ఉద్దేశించిన తర్క అని చెప్పింది.

అమెరికా సెంట్రల్ సిరియా శాంతి ప్రయత్నాలకు సహాయపడేందుకు ఈ తర్క ఉద్దేశించబడిందని చెప్పింది. అయితే ఈ ప్రయత్నాలు ప్రజాస్వామ్యం తీసే దెబ్బలకు కూలిపోక తప్పదని హెచ్చరించింది.

ఈజిప్టు ప్రధాని ఫౌజీ రాజీనామాకు ప్రెసిడెంట్ ఆమోదం

నూతన మంత్రివర్గం ఏర్పాటు యత్నాలు

కయిరో, నవంబరు 16— ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ నిన్నటి ప్రధాని మహ్మద్ ఫౌజీ రాజీనామాను ఆమోదించారు.

ఫౌజీ నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సాదత్ కోరారని అధికారికంగా ప్రకటించారు.

నూతన ప్రభుత్వం ఏర్పాటు జరిగేవరకు ఇంతకు ముందు సాంస్కృతికరంలో వున్న మంత్రులంతా తమ స్థానాలలోనే వుండవలసిందిగా [illegible]

ప్రభుత్వాన్ని [illegible] లోనే ఫౌజీ ప్రకటించినప్పటికీ ఆయన రాజీనామా ఆశ్చర్యం కలిగించలేదు.

తమిళనాడులో మునిసిపల్ ఎన్నికలు

రాష్ట్ర కొత్త కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయం కార్యవర్గంచే ఆమోదం

సేలం, నవంబరు 16— వచ్చే నెలలో రాష్ట్రంలో జరిగబోయే మునిసిపల్ ఎన్నికలలో పది మునిసిపాలిటీలలో కమ్యూనిస్టుపార్టీ, ఏర్పాటుచేసిన ఏడు పార్టీల సంయుక్తలో చేరడానికి పార్టీ అధ్యక్షుడు అంగీకరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తమిళనాడు అధికార కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించింది

కార్యవర్గం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. సమావేశానంతరం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ ఈ విషయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రకటించారు

కమ్యూనిస్టు పార్టీ, డి. ఎం. కె అధికార కాంగ్రెసు, ముస్లిం లీగ్, సి. ఎన్. పి, పార్వర్డ్‌బ్లాక్, తమిళ అనుకూలం కలసి గత బుధవారంనాడు ఒక సంయుక్త ప్రకటన ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు విదితమే.

కామన్వెల్త్ మనుగడ భంగం కలగరాదంటే...

సహకారానికి నూతనావకాశాలను అన్వేషించాలని శ్రీమతి గాంధీ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 16— కామన్వెల్త్ మనుగడకు భంగం కలగరాదంటే సభ్యదేశాలకు అది ఏమైనా ఉపయుక్తంగా వుండవలసిందే మరిప్పుడు సహకారానికి అవకాశాల గురించి అన్వేషించడం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు హెచ్చరించారు

కామన్వెల్త్ గణాంక నిపుణుల ఎనిమిదవ మహాసభకు ఇక్కడి విజ్ఞానభవన్‌లో శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవం చేస్తూ, అన్ని సభ్యదేశాలను సమన్వయితో పరిశీలించి, వాటి అవసరాలను ఆశలను గుర్తించడం జరిగినప్పుడే కామన్వెల్త్ దేశాల మధ్య సహకారం పెంపొందగలదని ఉద్ఘాటించారు

ఈ మహాసభకు దాదాపు 20 కామన్వెల్త్ దేశాలనుంచి ప్రతినిధులు హాజరైనారు నవంబరు 28 వ తేదీ వరకు ఈ మహాసభ కొనసాగుతుంది

ఈ మహాసభ ప్రతినిధులు అగ్రాకు విహారయాత్రకు వెళ్లారు

ఇంకలాల్‌పై ధారతీయ గణాంక సంస్థను సందర్శిస్తారు

కామన్వెల్త్ వ్యవస్థ దశలకి రావడానికి ఇండియా ప్రత్యేకంగా ప్రత్యేక కృషి చేసిందని అందుచే ఈ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొని మనుగడను సాగించడంలో కూడా శ్రీమతి గాంధీ సహకారం చే

తూర్పు పాకిస్తాన్‌లో మూడు లక్షలమంది మృతి

గురువారంనాడు సంభవించిన జలప్రళయంలో మరొక లక్షమంది జాడ తెలియని ఘోరస్థితి

ఢాకా, నవంబర్ 15—

ఈ శతాబ్దంలో కనీవిని ఎరుగనంతగా తూర్పుపాకిస్తాన్‌లో వచ్చిన పెనుతుపాను ఫలితంగా 3,00 000 మంది మరణించి వుంటారని అనధికారవర్గాల అంచనా.

అయితే పాకిస్తాన్ రేడియో మాత్రం 16,000 మంది మరణించినట్టు నిన్న రాత్రి ప్రకటించింది.

ప్రాణ నష్టం ఇంకా ఎక్కువగానే వుండవచ్చునని అనధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ రావల్పిండి "ఆకమిత్ర" పరకుల రవాణా నౌక ప్రయాణాన్ని రద్దుచేసుకొని రేపు విమానంలో తుపాను బీభత్సానికి గురైన ప్రాంతాలను చూస్తాడు.

మృత దేహాలు

సరాసరి జిల్లాలో నే 11 00 మృతదేహాలు కనుగొన్నట్లు అనధికార వార్తలద్వారా తెలియవచ్చింది.

పొరుగు జిల్లాలో మరొక 10 000 మృతదేహాలు కనుగొన్నారు

అయితే రేడియో ఢాకామాత్రం 11 168 మంది మరణించినట్టు ప్రకటించింది

సమితి తరఫు సంక్షేమ సంస్థ తూర్పు పాకిస్తానికు అత్యవసర ప్రాతిపదికపై సహాయం కార్యక్రమాలను ప్రారంభించింది ఆహారం మందులను రెడ్‌క్రాస్ సంస్థ సప్లయిచేస్తున్నది.

గంగానది ముఖద్వారం వద్దగల హతియా దీవులోనే 5000 మంది మరణించినట్లు ఢాకా వార్తలు తెలియజేస్తున్నాయి ఈ దీవిలో 60,000 మంది మరణించినట్లు ఇంతకుపూర్వం వచ్చిన వార్తలు తెలిపాయి అందులో 1,20 000 మంది వున్నారు వారిలో సగంమంది మునిగి వుంటారని ఒక అధికార అంచనా ఆధారంగా వార్త వచ్చింది

భోలాదీవిలో మృత్యువుబారి మరణించారని అంటున్నారు.

హిందూ యాత్రికులు

దుర్గా దేవిని సందర్శించిన వేలాది హిందూ యాత్రికులు మరణించినట్లు వచ్చిన వార్తలు ఖచ్చితమని అంటున్నారు.

ఈ దీవికి 40,000 మంది 50 000 మంది హిందువులు వెళ్ళారు.

చిటగాంగ్ రేవుకు హెచ్చు నష్టం జరిగింది.

ధారతీయ నౌకలకోసం గాలింపు

ఆచూకీ తెలియకుండా పోయిన "ఇకమిత్ర" నౌక కోసం ఇండియా పై మానిక ఏజెన్సీకి చెందిన విమానం, రెండు నౌకలు ఎడు నదీ గంటల సేపు పాకిస్తాన్ సముద్ర జలాలలో అన్వేషణ సాగించాయి అయితే. ఈ అన్వేషణ ఫలించలేదు.

రేపు ఉదయం తిరిగి గాలింపు చర్యలను ప్రారంభిస్తాయి గాలింపు చర్యలకు పాకిస్తాన్ అధికారులు అనుమతించారు.

5.5 0 టన్నుల ఈ నౌక జనవరి. ఉప్పు మన్నగు సరుకులను తీసుకొని కువైట్‌కు వెళుతున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది

ఈ నౌకలో 40 మంది సిబ్బందివున్నారు మొన్న 12 వ తేదీన ఈ నౌక నుంచి ఒక వర్తమానం వచ్చింది అప్పుడు ఆ నౌక సముద్రంలో 115 మైళ్ళ దూరంలో వుంది.

పెనుతుపాను ప్రాంతంలో వున్నట్టు ఆ నౌక నుంచి వచ్చిన చివరి వర్తమానం తెలిపింది

ప్రపంచ రెడ్‌క్రాస్ విజ్ఞప్తి

తూర్పు పాకిస్తాన్‌లో ఉప్పెనకు గురైన ప్రాంతాల ప్రజలకు సహాయం చేయవలసిందిగా ప్రపంచ రెడ్‌క్రాస్ సంస్థ విజ్ఞప్తి చేసింది

అయితులేకం సందర్శించి తక్షణం సహాయం చేయవలసి వున్నదని రెడ్‌క్రాస్ సంస్థ తెలిపింది. దుస్తులు, వస్త్రాలు, సాబూడి విద్యమిన్ టాబ్‌లెట్స్ వైద్య రూపంలో సహాయం అవసరమని విపత్ దేశాలకు ప్రపంచ రెడ్‌క్రాస్ విజ్ఞప్తిచేశారు.

ప్రపంచం బ్యాంకి బృందం సభ్యులు

ప్రపంచబ్యాంకి బృందం సభ్యులు నేటి ఉదయం సుడిగాలిగా పరిశీలన చేసుకొన్నారు.

ఇంతకుపూర్వం వీరి ఆడతెలియక భయాందోళనలు చెందవలసి వచ్చింది.

నౌఖాళీ జిల్లాలో లక్షమందికి పైగా మృతి

నౌఖాళీ జిల్లాలో రెండు లక్షల మంది హతమారినట్లు లక్షమంది మునిగి వుండవచ్చునని అనధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

తీర ప్రాంతాలలో రెండువేల దీవులపై ముంచు అలుపులుపైగా సముద్ర కెరటాలు పొంగినందువల్ల నది లక్షలమందికి పైగా నిర్మూలయ్యి వుండాలి.

ఆ ప్రాంతంపైగా విమానంలో వెళ్ళిన ఒక చోటనుండి ఎది వేల తరవుమైళ్ళ ప్రాంతం వస్తానికి గురైనట్లు అంచనా వేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ధ్వంసమైనప్రమాద విపత్తులను పునరుద్ధరింపజేయగలిగి, దిక్కు మొక్కు లేకుండాపోయిన ప్రాంతంతో సంబంధాలు పెటుకోగలిగితే నష్టపడినవారి సంఖ్య మరింత ఎక్కువగావుండే అవకాశాలు వున్నాయి

పోస్టుకార్డు ధర హెచ్చింపు

కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15— నవి ఫైసల పోస్టుకార్డు బట్వాడాకు తంతి-తపాలా శాఖకు 16 4 ఫైసలు వ్యయమవుతుంది.

ఆకాశవాణి విర్వహించిన గోష్ఠిలో కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఈ వివరం నేడు వెల్లడించారు

పోస్టు కార్డుల మీద పాలిన 6 61 కోట్ల రూపాయల నష్టం వస్తున్నదని ఆయన అన్నారు

పోస్టు కార్డు విషయంలో నూటికి 40 పంతుల వరకు సబ్సిడీ ఇవ్వవచ్చునని వారికి తమమని సూచించింది దాని ప్రకారం పోస్టు కార్డు వెల 12 పైసల వరకు పెంచాలని ఆయన అన్నారు.

ఇండో-సోవియట్ మైత్రికి నెహ్రూ కృషి

'సోవియట్ ల్యాండ్' నెహ్రూ అవార్డుల ప్రదానోత్సవ సభలో ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 15— 1970 వ సంవత్సరం సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డుల ప్రదానోత్సవ సభలో ప్రసంగించిన పత్రికలందరూ ఇండో - సోవియట్ మైత్రికి నెహ్రూ చేసిన కృషిని ప్రశంసించారు.

అవార్డుల ప్రదానం చేయవలసిన రాష్ట్రపతి శ్రీ గిరి పనిమీద రాలేనందున ఆ కార్యక్రమాన్ని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిర్వహించారు.

డాక్టర్ కరణ్‌సింగ్‌తోపాటు సభలో సోవియట్ రాయబారి ఎన్. ఎస్. పగోర్ సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు విజేత రిమాల్ గుండేవ్. ఇండో సోవియట్ మైత్రీసంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. ఎస్. మీనన్ పత్రికలు ప్రసంగించారు

ఒక్కొక్కరికి ఎనిమిది వేల రూపాయలు ఇచ్చే ఈ అవార్డును హిందీ నవలా రచయిత అమృత్‌లాల్ నాగర్, మళయాళ నవలా రచయిత శ్రీ ఎల్. పి. కేశవదేవ్‌కు, తదనంతరం ఒడిశాకు అందజేశారు.

ఈ సమావేశానికి గ్రహీతలను రెండువారాల పాటు సోవియట్ పర్యటనకు తీసుకువెళతారు.

మెదడు ఆపరేషన్‌లకు ఉపయోగపడే కనుగొనటం

భారతీయ నిపుణుల అద్భుత విజయం

న్యూఢిల్లీ నవంబరు 15 — ఇక్కడి వున్న రారతీయ వైద్య పరిశోధన సంస్థ పెద్దమొత్తం శస్త్ర చికిత్సలో ఉపయోగపడే కనుగొనటాన్ని తయారుచేసినట్టు సంస్థలో పనిచేస్తున్న డాక్టర్ సి ఉపాధ్యాయ నేడు తెలియజేశారు.

ఈ కనుగొనటం ఇండియాలో తయారు చేయబడింది పైగా చాలా చవుక

డాక్టరు ఉపాధ్యాయ సంస్థకు చెందిన పిల్లల శస్త్ర చికిత్సా విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా వుంటున్నారు.

అంధత్వం, పక్షవాతం వయస్సుతోపాటు తెలివితేటలు పెరగకపోగా కుంచించుకు పోయేందుకు కారణమైన తల పెరుగుదలతో బాధపడే శిశువులకు ఈ "కనుగొనటం వరప్రసాదమని ఆయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్ తుపాను బీభత్సం

(1 వ పేజీ తరువాయి)

ఈ నిష్ఠ సమయంలో అమెరికా నుంచి ఏ రకమైన సహాయం అవసరమో చిత్రయం చేయమని పాకిస్తాన్ అధికారులతో కూడ్చుని చర్చించవలసిందిగా విక్సన్ అమెరికా రాయబారికి ఆదేశించారు.

హిందూ యాత్రికులు

తూర్పు పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళిన హిందూ యాత్రికులు వాతావరణం సరిగా లేనందున వెళ్ళదలచుకున్న దూరాన్ని దీనికి చేరుకోలేదని. అందువల్ల యాత్రికుల నష్టం నష్టం తక్కువ అని ధరిలోని అధికార వర్గాలు తెలిపాయి.

సహాయ కార్యక్రమాలకు యాహ్యాఖాన్ పర్యవేక్షణ

తూర్పు పాకిస్తాన్‌లో సహాయ కార్యక్రమాలను ప్రెసిడెంటు యాహ్యాఖాన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

పోప్ పాల్ ఒక సానుభూతి సందేశం పంపించారు.

అంతర్జాతీయ సహకారానికి విజ్ఞప్తులు వెళ్ళాయి. ఇంత బీభత్సం మూలంగా ఏర్పడ్డ రోగాలు రాకుండా చూడటం మానుకు చెంతనే సప్లయి చేయాలని కంటోన్మెంట్ బట్టలు పాలు పిడిమిస్తు సప్లయిచేయాలని రెడ్‌క్రాస్ సొసైటీల సమాఖ్య ఖేనీనాలుకు విజ్ఞప్తి చేసింది

సైనికదళాల తరలింపు

చిటగాంగ్ నుంచి నౌఖాలికి పాకిస్తాన్ సైనిక దళాలు హుటాహుటిన సహాయ కార్యక్రమాలకై తరలిపోయాయి.

త్రివ్ర సహాయం అందుకోవలసిన ప్రాంతాలు ప్రజల సహకారం అందుకోవలసిందిగా విక్సన్, ఢిల్లీలు, ధారా సైనిక శకటాలు వెళ్ళాయి.

అయితే సహాయక వస్తువులు దానంగా లేవన్న హెచ్చరికలుకూడా చేశారు

ఉథాంట్ సందేశం

తూర్పు పాకిస్తాన్‌కు సహాయం ప్రకటిస్తూ బర్మాదేశ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు ఒక సందేశం పంపించారు.

ఆ సందేశంలో ఆయన జరిగిన ఘోర కరిమిల్ల పరిణామం వ్యక్తంచేశారు పార్టీ మైన సహాయాన్ని సమితి అందిస్తుందని ఆయన అన్నారు.

నామరూపాలు లేకుండాపోయిన నాలుగు దీవులు

ఢాకా, నవంబర్ 16— తూర్పు పాకిస్తాన్ తుపానుకు ఉదివేసిన ఉప్పెన మూలంగా బంగాళాఖాతంలోని కనీసం నాలుగు దీవులైనా నామరూపాలు లేకుండా కొట్టుకుపోయినట్టు, ఈ దీవులలో నివసించేవారు కొట్టుకుపోయినట్టు పాకిస్తాన్ ప్రభుత్వం అధికారులు అభిప్రాయపడ్డారు.

వలిలంగా మృతుల సంఖ్య లక్షలసంఖ్యలో వుండవచ్చునని కొంటున్నారు

తుపానొచ్చినవారు పోగా హతియా, రామగతిక్, దాల్చార్, భోలా దీవులలో కొద్దిమందిగా మిగిలినవారిని గుర్తించడం తేలికేనని అధికారులు అంటున్నారు. ఈదీవులు గంగానది డెల్టాలో ఢాకాకు దక్షిణంగా 96 కిలోమీటర్లలో వున్నాయి.

కడచిన శుక్రవారంనుంచి ఇయట్ ప్రాంతంలో సంభవించిన వూర్తిగా తెగిపోయినదాని ఎలాగోలా ప్రతికి బయట దీవుల్లోని మృతులసంఖ్య ఎంత స్పష్టంగా తెలుస్తుంది. ఈ సంఖ్య పెరగవచ్చునని అనుకుంటున్నారు.

బ్రిటిష్ ఇంజనీర్ అంచనా

ఇప్పటికి దొరకకుండాగాని ప్రాంతాలపై విమానంలో ఎగ్జిబిట్ చేసిన బ్రిటిష్ ఇంజనీర్ ఒకడు తీవ్ర నష్టానికి గురైన వారికెలా దీనికి దక్షిణంగాను, ఎత్తుగాను వున్న దీవులను పెద్ద దురవస్థకు పర్యంతం అయిపోయినట్టు నిన్నటి ఒక ప్రకటన చేశారు. అందులో అయన "వెంటనే సహాయ కార్యక్రమాలు అమలుజరపవలసిన అవసరం వుంది" అని చెప్పారు.

"కొందరు జీవించి వున్నట్టు కనబడుతుంది కాని వీరికి కదలికలు కనిపించడం లేదు అని ఆయన అన్నారు.

చంద్రకక్ష్యలో లూనా-17

మాస్కో, నవంబర్ 15— రష్యా ప్రయోగించిన లూనా-17 ఇప్పుడు చంద్ర మండలం కక్ష్యలో పరిభ్రమిస్తున్నట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది

ప్రతి గంటా 56 నిమిషాలకు ఒకసారి లూనా-17 చంద్రుని చుట్టు తిరుగుతున్నది.

"నెహ్రూ సంప్రదాయాన్ని పరిరక్షించాలి"

కేంద్ర మంత్రి శ్రీ ఫాడిల్కార్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16— నెహ్రూ సంప్రదాయానికి "ఒకమైన ప్రమాదం వచ్చిందని. నెహ్రూ మాజీ సహచరులు ఆ సంప్రదాయంపై దాడి ప్రారంభించారని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ అనిల్ ఫాడిల్కార్ నేడు హెచ్చరించారు

నెహ్రూ కీర్తిప్రతిష్ఠలను దెబ్బతీసేయత్నాలను వ్యతిరేకంగా జరిపే పోరాటం, అధికార కాంగ్రెసుకు మాత్రమే పరిమితమై వుండరాదని. విశాలప్రాతిపదికన దానిని నడిపాలని నెహ్రూతో జరిగిన అధ్యక్షుడు యస్ సదస్సులో మాట్లాడుతూ అన్నారు.

నెహ్రూ పాటించిన విలువలు మరుగుపరిచేందుకూడా ఆయన జీవనాదర్శాలు ఇప్పుడు అంగీకరించేందుకు లేవని అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెసు నెహ్రూ జయంతిని కూడా జరపలేదని కాంగ్రెసు సమైక్యంగా వున్నప్పుడు నెహ్రూ జయంతిని జరపడం సంప్రదాయంగా వచ్చిందని ఆయన అన్నారు

సాధ్యమైతే నెహ్రూ కీర్తి ప్రతిష్ఠలను దెబ్బతీయడం వారి సంకల్పమని. అయితే ఇది బహిరంగంగా చేసే ధైర్యంలేదని, అందువలనే మన దేశ ప్రజలకు నెహ్రూ అన్నదాని సంప్రదాయాన్ని పరిరక్షించాలని ప్రయత్నిస్తున్న శ్రీమతి ఇందిరా గాంధీపై దాడికి దాడి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు

వారి "పరివర్తన కార్యక్రమం" ప్రధాని ఇందిరా గాంధిని పదవినుంచి తొలగించడమని ఆయన అన్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మృతికి గురించి కూడా దర్యాప్తు జరపాలని కోరడం గురించి అయన స్పందించి అరకే పోవలిస్తు చేసినటి సంబంధాలను అభివృద్ధిపరచుకొంటూ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచాలని ప్రధాని ప్రభుత్వ అశక్తి పాలు చేయడానికి అన్ని శక్తులు ప్రతి పక్షంలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధిని పదవినుంచి తొలగించడంతోనే ప్రతిపక్షం సంతృప్తి చెందదని. నెహ్రూ సంప్రదాయాన్ని కూడా "నాశనం చేయడమే దాని లక్ష్యమని అన్నాడు

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడ ప్రసంగించారు

ప్రిన్స్ సిహనౌక్ సందేశం

పదవీచ్యుతులైన కంబోడియన్ అధిపతి ప్రిన్స్ సిహనౌక్ ఒక సందేశం పంపుతూ నెహ్రూ సేవలను కొనియాడారు.

కామన్వెల్త్ వాదానికి స్వతంత్రంగా నెహ్రూ జరిపిన పోరాటాన్ని కొనియాడుతూ సహకారసంపన్నట్ల ఆయన విశ్వాసాన్ని గురించి ప్రిన్స్ సిహనౌక్ ప్రస్తావించారు.

"మహారాష్ట్ర బంద్"

వచ్చే 24 వ తేదీన నిర్వహణకు కార్యాచరణ సంఘం నిర్ణయం

బొంబాయి నవంబరు 15— మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మెకు సానుభూతిగా వచ్చే 24 వ తేదీన "మహారాష్ట్ర బంద్" ను నిర్వహించాలని కేంద్ర ఫెడరేషన్ కార్యాచరణ సంఘం నేడు నిర్ణయించింది

అన్ని ప్రేడ్ యూనియన్ సంస్థలకు కార్యాచరణ సంఘంలో సభ్యత్వంవుంది.

బెంగాల్‌లో తక్షణమే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం

అమలు జరపాలని రాజ్యసభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ మెహతా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 16—

క్షీణించిన పశ్చిమ బెంగాల్‌లో త్వరగా సాధారణ పరిస్థితులను ఏర్పరచడానికి తక్షణమే ఆ రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని అమలుజరిపాలని రాజ్యసభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఎన్. మెహతా నేడు ప్రభుత్వాన్ని కోరారు.

బెంగాల్‌లో పరిస్థితులు క్షీణిస్తున్నవని తన్నును ప్రారంభిస్తూ అయన అలా అన్నారు శాంతి భద్రతలను కాపాడడంలో ఘోరంగా విఫలమైన ఇవన్నదు శ్రీధవానీకు బదులుగా ఎరిసి తుంటను అదుపులోకి తీసుకొనిగల సమర్థ విదుమించాలని కూడా అయన సూచించారు.

పశ్చిమబెంగాల్‌లో, విజయానికి మొత్తం మీద దేశంలో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయంటే దేశం అగ్నిపర్వతంమీద వున్నట్టు వుందని శ్రీ మెహతా పేర్కొన్నారు

నక్సలైట్ అనబడే అల్పసంఖ్యాకులం మొత్తం జాతిని బెదిరిస్తున్నవని హత్యలు దాడులు, పిల్లలను అపహరించడం పెరిగిపోతున్నవని పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకొని పోలీసులని అయన సమర్థించారు.

నిరసన నిర్వహణవల్ల శ్రద్ధ బహిరంగంగా ఉద్ఘాటిస్తున్న కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను మార్చడంలో మిన్నకుండున్నదని స్వతంత్ర పార్టీ సభ్యుడు ఆరోపించారు.

ఎమర్జెన్సీ రాష్ట్రాల ఎస్.జి.టి.ల సమ్మె కొనసాగింపు

చర్చల ప్రయత్నం వైఫల్యం

బొంబాయి నవంబర్ 15— అయిదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సంప్రదింపులు ప్రారంభించేందుకు అనుకూల వాతావరణం సృష్టించడానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. ఎస్ దుబుస్ చేసిన ప్రయత్నం విఫలమయింది

ఎస్ టి ఓ ల నాయకులతో చర్చించి జరిపిన తరువాత శ్రీ దుబుస్ సహకారాన్ని ముఖ్యమంత్రితో సంప్రతింపులు జరిపారు.

సమ్మె విరమించవలసిందిగా ఎస్ టి ఓ ల ప్రతినిధులతో సంప్రతింపులు జరపవలసి సహకారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పరి విరమణ తీరు: షెడ్యూల్డు కులాల జాబితా

హైదరాబాద్ నవంబరు 15— "పరి విరమణ" జరగకపోతే, షెడ్యూల్డు కులాల ఎటికల చేర్పులకు, అ సంబంధ ఇటీలు మాజీ డిప్యూటి మేయర్ శ్రీ కాకోడ అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

ఆదాయం పన్ను శాఖ దాడులు

శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ విమర్శ

మద్రాసు, నవంబరు 15— ఆదాయపన్ను శాఖ ఇటీవల జరిపిన దాడులవల్ల తమిళనాడులోని పరిశ్రమికి రంగం బాగా ఆందోళన చెందినట్టు దక్షిణ భారత పరిశ్రమల వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నేడొక ప్రకటనలో తెలియజేశారు

ఒక్క పరిశ్రమపైన ఈ దాడులు ప్రత్యేకించి ఎందుకు జరగాలో అర్థం కావడం లేదని అయన విమర్శించారు.

ప్రకృతి పై పరిశ్రమలు, అత్యవసర పరిస్థితులలో చేస్తున్న సేవలకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమ్మెల రూపంలో పరిశ్రమ కొట్లకొంది రూపాయలు దెబ్బతిన్నవని శ్రీ శ్రీనివాసన్ పేర్కొన్నారు.

పెద్దకర్మ

దేవభక్తుని వెంకటప్పయ్య

గారు 14-11 1970 న దివంగతులైనారు. పెద్దకర్మ 22-11-70 న గుంటూరులో చేబోలులో జరుపబడును

ఇట్లు,

భార్య : గంగాభవానమ్మ

కుమార్తె : లక్ష్మీనరసింహారావు

కుమారుడు : సూర్యదేవర

సరోజినీదేవి

జననం : 25-3-1903

మరణం : 13-11-1970

ఐదు లక్షల పశువుల నష్టం

ఢాకా, నవంబర్ 15— తుపాను ఉప్పెనవల్ల తూర్పు పాకిస్తాన్ రెండు లక్షల గృహాలకు పైగా తుడిచి పెట్టుకొని పోయినట్లు వందలకు అపారమైన నష్టం జరిగినట్టు తూర్పు పాకిస్తాన్ సంస్థ పేర్కొన్నది

అయిదు లక్షల ఎద్దులు చనిపోయాయి. పేలాది పడవలు మునిగిపోయాయి

నష్టానికి గురైనవారికి సహాయం చేయడానికి సాధ్యమైనంత వనరులను సేకరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అధికారులు ఎవరించారు.

కొట్టుకుపోయిన మానవ మృతి దేహాలు, ఎక్కడ కేంద్రాలవల్ల వ్యాధులు ప్రబలవచ్చునని అధికారులు ఆందోళన పడుతున్నారు.

బహుమతి ప్రదానోత్సవం

వాయిదా

ఆసియా మోటారుకార్ల సందర్భంలో గెలుపొందినవారికి బహుమతులను ఇచ్చే కార్యక్రమాన్ని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ తుపాను బాధితుల పట్ల పాటించాలని రద్దుచేసినట్లు పాకిస్తాన్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

వచ్చే 28 వ తేదీన ప్రధానితో శ్రీ వీరేంద్రపాటిల్ చర్చ

బెంగుళూరు, నవంబర్ 16— మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదం గురించి ప్రధానితో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ వచ్చే 28 వ తేదీన చర్చిస్తారు.

మొన్న 11 వ తేదీన ప్రధానితో సంప్రతింపులు జరపడానికి మైసూరు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళారు అయితే ప్రధాని వారిని వెళ్ళకుండా నిలిపివేశారు.

సస్పెన్సుతో పరిస్థితులు

శాంతియుతంగా పరీక్షల నిర్వహణ

నక్సలైట్ బెడద దృష్ట్యా కట్టుదిట్టమైన చర్యలు గైకొనడానికి ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా నవంబరు 16—

పరీక్ష కేంద్రాలపై నక్సలైట్స్ దాడిజరిగే ప్రమాదం దృష్ట్యా శాంతియుతంగా పరీక్షలు జరిగేటట్లు చూడడానికి చర్యలు గైకొనడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిశ్చయించినట్లు గవర్నర్ ప్రధాన సలహాదారు శ్రీ బి. బి. ఘోష్ నేడిక్కడ తెలియజేశారు.

అయన ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలపై ఐయిదుగురు ఏమైనా దాడులు జరిగితే పరిరక్షించడానికి అక్కడ అవసరమైన పోలీసు కేంద్రాలు, హోం గార్డులు, జాతీయ వలంటీర్ దళాలను వుంచడానికి ఏర్పాట్లు జరిగినట్లు అయన తెలియజేశారు

పరీక్ష కేంద్రాలలో శాంతియుతంగా పరీక్షలు నడవడం ముఖ్యంగా ప్రభుత్వం బాధ్యత అయినా ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల సంఘాలు, ప్రజలుకూడా సహకరించాలని అన్నారు.

శాంతియుతంగా పరీక్షలు నడిపడానికి ఎటువంటి సహాయం కావలసినదో తెలుసుకొనడానికి పోలీసు శాఖ విద్యా సంస్థల అధికారులతో సంప్రతించవలసినదిగా అన్ని పోలీసు సేషన్లకు ఆదేశించవలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు చేసినట్లు శ్రీ ఘోష్ చెప్పారు

త్రివ్రవాదం చర్యలను ప్రతిఘటించవలసిన అవసరాన్ని పత్రికలు, వివిధ ప్రాంతాలలో ప్రతిఘటన ఉద్యమాలను నెలకొల్పాలని బంగ్లా కాంగ్రెసు, హార సంస్థ ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన వార్తలపై హర్షం ప్రకటించారు.

ఎస్. ఎస్. టి. సంస్థచే ప్రచురణ సంఘం

పరీక్షలు జరిగేప్పుడు దౌర్జన్య చర్యలను ఎదుర్కొనడానికి రాష్ట్రంలోని ఎడు వందల పాఠశాలలో ప్రతిఘటన సంఘాలను నెలకొల్పడానికి ప్రజా సోదరుడు ప్రారంభించిన విద్యార్థి సంస్థ నేడు నిర్ణయించింది.

ప్రభుత్వానికి బంగ్లా కాంగ్రెసు విజ్ఞప్తి

ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాపించిన హింసాత్మక వాతావరణాన్ని నిర్మూలించడానికి కఠినచర్యలు గైకొనవలసిందిగా బంగ్లా కాంగ్రెసు కార్యవర్గం నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

కార్యవర్గం నేడిక్కడ శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షతలో సమావేశమైంది.

ముఖ్యంగా పాఠశాలలలో పరీక్షలు, రాష్ట్రంలో ఎంతకాలం జరుగుతున్న పంచర్యంలో ప్రస్తుతం వున్న శాంతి భద్రతల పరిస్థితి. రాజకీయ పరిస్థితులను కార్యవర్గం చర్చించింది

ప్రతిరోజూ మానవ హత్యాకాండ జరుగుతున్నందుకు కార్యవర్గం ఆందోళన వ్యక్తంచేసింది

ఇటువంటి హింసాత్మక సంఘటనలను అణచివేయడానికి గట్టిగా వ్యవహరించే ప్రభుత్వం చుట్టుకుగా వ్యవహరించవలసిందని కూడా ప్రభుత్వాన్ని కోరింది

గుర్తు తెలియని రెండు శవాలు

కలకత్తా నగరంలో సుమారు శివార్లలో పిక్కు కత్తిపోట్లు గల రెండు గుర్తు తెలియని శవాలు కనిపించాయి.

తూర్పురైలుకత్తా లైనుపై ప్రాంతంలో పరీక్షలు ప్రారంభం ఉదయం జరుగుతున్న 24 పరగణాల జిల్లాలో ఇటువంటి ఘటనలు ప్రాంతంలో 20 సంవత్సరాల యువకుని వ్యక్తిదేహం కనిపించాయి.

ఇతర కలకత్తా తూరాదాపై పోలీసు ప్రాంతంలో ఒక వ్యక్తిని కొందరు దుండగులు కత్తితో పొడిచివేశారు. అతనిని ఆసుపత్రిలో చేర్చారు.

నేటి ఉదయం ఆ ప్రాంతంలోని విముక్తి స్వామి పరిధిలో కొందరు యువకులు బాంబులు ప్రేల్చారు. అయితే, ఎవరు గాయపడలేదు.

24 పరగణాల జిల్లా పోలీసులు కమ్యూనిస్టు మార్క్సిస్టుల వర్గాల మధ్య జరుగుతున్న ఒకరి మరణానంతరం తర్వాత బాంబులు ఉపయోగించడం అయిదుగురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తున్నది.

భూనిజాన్వేషణ కార్యక్రమాలకు కేంద్ర సహాయ సంస్థ

ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్త సలహా

న్యూఢిల్లీ, నవంబరు 16— దేశంలో భూగర్భ సర్వే, భూనిజాన్వేషణ కార్యక్రమాలను పునర్వ్యవస్థీకరించడానికి భూగర్భశాస్త్రం భూతపంపదలకేంద్రబోర్డును ఏర్పాటుచేయాలని ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్తలు డాక్టర్ కె. జాకబ్ సూచించారు.

అయన ఒక ప్రకటన చేస్తూ. అటువంటి బోర్డును ఏర్పాటుచేసినదయితే ఇప్పుడు రాదాపు చచ్చిపోయి వున్న అన్వేషణ కార్యక్రమాలకు ప్రాణప్రతిష్ఠ జరుగగలదని అన్నారు.

ఎక్కువ బరువును తోలండి

డన్‌లప్ టైర్స్

భారతదేశపు అత్యంత ప్రియమైన టైరు

యు.పి. మంత్రివర్గంలో ఎస్. ఎస్. పి. సభ్యులు

రాజీనామా ఇవ్వాలని ప్రత్యర్థివర్గం నాయకుని సూచన

లక్నో, నవంబర్ 15— పార్టీ కార్యదర్శి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, శ్రీ మధులిమాయేల ఆదేశాలకు వ్యతిరేకంగా ఉపాధ్యక్షుడు యు. పి. సంయుక్త విధాయక్ దళ్ మంత్రి వర్గంలో చేరినట్లు ఎస్. ఎస్. పి. ప్రత్యర్థి వర్గం నాయకుడు శ్రీ మసూద్‌తో పేరు వెల్లడించారు.

మంత్రి వర్గంలో చేరినవారిని బయటికి రావలసిందిగా ఎస్. ఎస్. పి. శాసనసభ్యులలో పెద్దారికి సభ్యులు కోరగలరని, వారు రాజీనామాచేసి బయటికి రాకపోతే వారిని బహిష్కరించక పలసిందిగా విపారమ చేయగలమని అయన అన్నారు.

రేపు ఎస్. ఎస్. పి లెజిస్లేటర్ పార్టీ సమావేశం జరుగుతుంది.

పెంబర్ల ఉర్కిలాని నిరసిహేరీలో పొగమంచు కారణంగా నవంబర్ 14 వ తేదీన ఒక బస్సుతో లారీ ఢీకొనగా 16 మంది మరణించారు.

No. 25694-D3-60 Dt. 9.11.70

చిట్ టెండరు నోటీసు

నెం 25694-D3-60

తేదీ 3-10-70నకు

సవరణ

ఈ క్రింద నుదహరించిన పనికి టెండర్లు తీసుకొనుట రోజు 14-11-70 నుండి 28-12-70 వరకు మార్చబడినది.

పనిపేరు :— మద్రాసు-కలకత్తా రోడ్డు మైలు 424/4 నుండి 443/0 (కి. మీ. 721 నుండి 751 వరకు విజయవాడ-నిడదవోలు రోడ్డు) వెడల్పు చేయుటకు మరియు గట్టిపరచుటకు.

టెండరు పారముల కొరకు దరఖాస్తు అయి తీసుకొను తేది 4.12.70 వరకు పొడిగించబడినది టెండరు షెడ్యూళ్ళు 8.12.70 నుండి 11.12.70 వరకు ఇవ్వబడును.

మిగిలిన వివరములలో మార్పులేదు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్

మానేరు డివిజను కాంట్రాక్టరు ఇంజనీరు.

వైద్య నిపుణులు రాక

పక్షవాతగ్రస్థులు అస్థి వరములకు జబర్దస్త నిపుణులు



డా ప్రధాన సిద్ధ వైద్యులు Dr. R. V. రాజసి గారు R. M. P. (and) S. M. P. క్రింద కేంద్రమంజకు విచ్చేస్తున్నారు. తామరి, బొల్లి, తెల్లమచ్చ, పక్షవాతము, పక్షవాతం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాన, నరముల బలహీనత, దాతుబలహీనత, జీవితసుఖం లేనివారు, నైనంటే మా వైద్యుని సంప్రదించండి సుఖం పొందండి.

ప్రో గ్రా మ్

ప్రతి నెల	ఎవరికే ప్రదేశం
9 మంది 12వరకు	బొంబాయి-కారదా భవన్, మాటుంగా, బొంబాయి-19
14	అదోని-ఇంద్రభవన్ (బస్ స్టాండ్ వద్ద)
15	బళ్ళారి-మీనాక్షి లాడ్జి (దాక్షాయణి థియేటర్)
16	అనంతపురం-రాయల్ రిఫ్రెషింగ్ రూమ్ (బస్‌స్టాండ్ వద్ద)
17	కడప-లాడ్జి ద్వారక (కలెక్టరు ఆఫీసు ఎదురుగా)
18	కర్నూలు-దంగా టూరిస్టు లాడ్జి (పార్కు రోడ్)
19	హైదరాబాద్ - శాత్ మహల్ హోటల్ (కింగ్ కోఠి)
20	విజయవాడ, హోటల్ కెఫె (పామా రంగంచౌక్ విజయవాడ 1)
21	రాజమండ్రి - శాంతివిలాస్ లాజా వీధి. (మెయిన్ రోడ్)
22	తాడేపల్లిగూడెం - శాంతివిలాస్ (రైల్వే స్టేషను కెదురుగా)
23	గుంటూరు-ఉడిపి శ్రీకృష్ణభవన్ (స్టేషన్ రోడ్)
24	చీరాల - జివి లాడ్జి
25	ఒంగోలు - హోటల్ అలిబాష్ (బస్‌స్టాండ్ వద్ద) మెయిన్ రోడ్
26	నెల్లూరు-శ్రీ కొమల లాడ్జి (జె. జి. వీధి)

వంద్రపడించేవారు ఉన్న రోజుల్లో సాయి 4 వరకు వంద్రపడింపుగలదు ఫీజు రూ. 3-00

Karthikeya Vaidyasalai,

PALNI P.O. (Tamil Nadu

ప్రజాక్షేమానికి పాటుబడిన మహానాయకుడు నెహ్రూ

ఆఫ్రో-ఆసియా దేశాల సదస్సులో చవాన్ ప్రభృతుల నివాళులు

న్యూఢిల్లీ, నవంబర్ 15—

జవహర్‌లాల్ నెహ్రూవలె ఎక్కువగా అధికారాలు చెలాయించిన వారుకాని, ఆ అధికారాలను ప్రజాహితం కోసమే ఉపయోగించిన నాయకుడు కాని దేశంలో లేనే లేరని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు.

నెహ్రూ జీవితంపై ఆఫ్రో-ఆసియా దేశాల సదస్సు ముగింపు సమావేశంలో అయన అలా అన్నారు.

భారత స్వాతంత్ర్య పోరాటాన్ని సమగ్ర దృష్టితో చూచిన ఏకైక నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమేనని కూడా అయన అన్నారు.

కోట్లాది ప్రజల దృక్పథాన్ని మార్చిన మహా నాయకుడు కూడా అయిన నని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

తన జీవితం, అరవయ నిండిన నెహ్రూ ఆదర్శాలతో మలచబడినాయని కూడా శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఈ సదస్సులో ప్రసంగించిన ప్రముఖులలో కేంద్ర మంత్రులు శ్రీ దినేష్‌సింగ్ శ్రీ పి. సి. భట్టా, కె. సి. రెడ్డి, పి. ఎస్. సి వైద్యుడు శ్రీ ఎన్. జి. గోరే ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలు కూడా వున్నారు.

ముగింపు సదస్సుకు శ్రీ ముల్కరాజ్ ఆనంద్ అధ్యక్షత వహించారు.

వర్ధమాన దేశాలకు ఎగుమతులు

విదేశ వాణిజ్య శాఖ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15— మన జాతీయోత్పత్తులలో కొంతవరకు వర్ధమాన దేశాల దిగుమతులకు ఐదులుగా ఎగుమతి చేయాలన్న ప్రతిపాదనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ ప్రతిపాదన కడపటి రూపుదిద్దు కొన్నదయితే ఉత్పత్తుల విస్తరణం తదితర వివరాలపై వర్ధమాన దేశాలతో సంప్రతింపులు జరుగుతాయని విదేశవాణిజ్యమంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కె. వి. లాల్ మీడియ ప్రకటించారు.

దేశంలో ప్రబలుతున్న సుఖవ్యాధులు

యజుర్ సభ ఆందోళన

జయపూర్, నవంబర్ 15—సాంఘిక ఆరోగ్యం నైతిక విలువల పరిరక్షణ భారతీయ సంస్థ 13 వ సమావేశ, నేడిక్కడ మూసింది.

దేశ ప్రజలలో సుఖవ్యాధులు ప్రబలుతున్నందుకు ఈ సమావేశం ఆందోళనను ప్రకటించింది.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరిగింది.

దేశంలో ఏరోజున్నా దాదాపు రెండు కోట్ల మంది సుఖవ్యాధులతో బాధపడుతున్నారని ఈ సమావేశం ప్రకటించింది.

ఆర్జెంటైనా పోలీసు ఉన్నతాధికారి కాల్పు వేత

బ్యూనస్‌ఐయర్స్, నవంబర్ 15 — ఆర్జెంటైనా ఫెడరల్ పోలీసు ప్రధాన సహాయాధికారి నిన్న మరికొందరితో కాల్చివేశారు.

స్థానిక సర్వీసింగ్ స్టేషన్‌లో అయన తన కారుకు "గ్యాసు" నింపుకోవడానికి వేచివుండగా ఈ దుర్ఘటన జరిగినట్టు అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఓస్వాల్‌డాండాల్ వయస్సు 45 సంవత్సరాలు.

భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున మూడుగంటల గంటలకు వేగంగా వెడుతున్న ఒక కారునుండి జరిగిన కాల్పులకు అయన మరణించారు.

ఆండ్రాల్ ఎవరు తమపేరే వెంబడి తెలియ లేదని పోలీసు శాఖ ప్రకటించింది.

అయితే, ఆండ్రాల్ పోలీసుశాఖ రాజకీయ విభాగంలో పనిచేస్తున్నందువల్ల ఇది దౌత్యసంబంధాలు త్యాగ అయివుండుటుందని పోలీసులు పేర్కొన్నారు.

"నక్సలైట్స్‌పై గట్టి చర్యలు తీసుకోవాలి"

తిరువేంద్రంలో శాంతిసేన సభ్యులచే నిరసనదీక్ష ప్రారంభం

తిరువేంద్రం, నవంబరు 16— "నక్సలైట్స్‌ను నిషేధించండి" "హంతకులను అరెస్టు చేసి, శిక్షించండి" "శాంతి భద్రతలను కాపాడాలి" "పరిపాలించడం చేతగాకపోతే వైదొలగండి" అంటూ నేటి ఉదయం ఇక్కడి సచివాలయం వద్ద ఒకరోజు లాంఛన నిరసన దీక్ష ప్రారంభించిన కేరళ శాంతి సేన వలంటీర్లు నినాదాలు చేశారు.

సంఘ వ్యతిరేక శక్తులపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకునేటట్లు చేయడానికి ప్రారంభించే ప్రజా ఉద్యమానికి ఇది ప్రారంభమని శాంతి సేన అధ్యక్షుడు శ్రీ కృష్ణభవనీ శ్రీ విలియం తందదిరి చెప్పారు.

నక్సలైట్ ప్రమాదం పెరిగిందనడానికి తయారే నిదర్శనమని, ఆ ప్రమాదాన్ని తొలగించడంలో ప్రభుత్వం విఫలమైతే, అధికారంలో కొనసాగడానికి ఆ ప్రభుత్వానికి హక్కు లేదని అయన అన్నారు.

ఈ సమయంలో గట్టి చర్య తీసుకోవలసిందని కేంద్రాన్ని కోరడానికి ఎడుగురితో కూడిన బృందాన్ని ఢిల్లీకి పంపింది సంకల్పించినట్టు శ్రీ తందదిరి చెప్పారు.

'పిరికిపంద స్టాలిన్'

కృశ్చెవ్ విమర్శ

న్యూయార్క్, నవంబర్ 16— స్టాలిన్ పిరికివాడని, అయన మానసికనితి పరిస్థితి కారణ సోవియట్ మాజీ ప్రధాని నికిటా కృశ్చెవ్ అభివర్ణించినట్లు 'లైఫ్' పత్రిక పేర్కొన్నది.

"కృశ్చెవ్ జ్ఞాపకాలు' అన్న శీర్షికక్రింద ఆ పత్రిక ప్రచురించబోయే వ్యాసాలకు సమీక్షను ప్రస్తూ అలా పేర్కొన్నది.

రెండవ ప్రపంచ యుద్ధంలో స్టాలిన్ యుక్రెయిన్ రంగంలో ప్రదర్శించిన పిరికితనం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడిగా తొడ్పడుతుందని కృశ్చెవ్ అంటున్నట్లు ఆ పత్రిక ప్రకటిస్తూ ఆ వ్యాసంలోని అంశాలను వ్రాసింది.

స్టాలిన్‌కు పెక్కు సంవత్సరాల వయస్సు పడుచుగా వున్న కృశ్చెవ్ తన అనుభవాన్ని అలా చెప్పారు.

గతంలో జరిగినటువంటి పొరబాట్లను భవిష్యత్తులో చేయకోవన్న జాగ్రతతో కృశ్చెవ్ మంచి రచనలవారిని ఉద్బోధించారు.

ఆసియా మోటారు కార్ల పందెంలో భారతీయుని గెలుపు

ఢాకా, నవంబరు 16— పెహరావ్ నుంచి ఢాకా వరకు (4350 మైళ్లు) జరిగిన ఆసియా ద్వితీయ మోటారు కార్ల పందెంలో భారతీయ డ్రైవరు వజీర్ హుస్సేన్ గెలిచాడు.

దివిసీమ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

నాగాయలంకలో మెరైన్‌బ్లాక్‌కుప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రమంత్రి తోట రామస్వామి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 16 — దివిసీమ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక అమలుజరపడానికి మంత్రులు శ్రీ తోట రామస్వామి, శ్రీ దాసరి పెరుమాళ్ల హామీ ఇచ్చారు.

వెనుకబడిన ప్రాంతాలు, ప్రజల అభివృద్ధి చెందకపోతే ప్రజా విప్లవం రాలేదని, అదే రామందే కార్యక్రమాలు అమలుజరపాలని శ్రీ రామస్వామి హితవు చెప్పారు.

బందర్లో పోలీస్ అహార పథకం క్రింద నాగాయలంకలో కృష్ణానది ఒడ్డున ఏర్పాటు చేసిన మెరైన్ బ్లాకు స్థానమును ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల రాష్ట్రాల మంత్రి శ్రీ తోట రామస్వామి ఆవిష్కరించారు.

కృష్ణానది ఒడ్డున బ్రహ్మాండంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రులు అలా హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళు అధ్యక్షత వహించారు.

తొలుత అవనిగడ్డ సహకార సంఘాల సమితి అధ్యక్షుడు శ్రీ మందలి వెంకటకృష్ణారావు స్వాగతం చెబుతూ, సముద్రతీర ప్రాంతం అవడంవల్ల ఆ నియోజకవర్గ సమితిని "మెరైన్ బ్లాకు"గా ప్రభుత్వం గుర్తించినదని, ఈ పథకం క్రింద 16 వేల స్క్వేర్ లాన్ బోటులు, తదితర పరికరములలో అరు లక్షల రూపాయల ఖర్చుతో ఈ పథకం ప్రారంభించామన్నారని శ్రీ మందలి వెంకటకృష్ణారావు తెలిపారు.

ప్రస్తుతం ఈ పథకంక్రింద 26 బోటులు నడిచేస్తున్నాయని, ఇంకా ఈ పథకం క్రింద పెద్దపెద్ద బోటు ఎనిమిది ఇవ్వవున్నారని, అయితే, ఈ బోటు అటుకుతున్న పోటులు నడిపిరాని, డీజిల్ ఇంజిన్ హార్పడగా ఈ ప్రాంతాన్ని గుర్తించి అభివృద్ధిపరచాలని అయన కోరారు.

చేపలపట్టే వారిని గ్రామాలలోకి తీసుకువెళ్ళడానికి రహదారి సౌకర్యాలు లేవని, ఒక సాంకేతిక నిపుణుని యిక్కడి ఏర్పాటుచేస్తే మరి నడిపడు, తదితర సమగ్రిని చెడిపోకి వెంటనే బాగుచేయగలరని అన్నారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి ఇక్కడి ఆశించినంగా జరగాలంటే కృష్ణానది సముద్రంలో కలిసే ప్రదేశం కావడంవల్ల చేపలు విరివిగా లభించగలవని శ్రీ మందలి వెంకట కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం నాగాయలంక ప్రాంతాన్ని గుర్తించి మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరారు.

ఇక్కడివారు పెద్దచేపలు, రొయ్యలు పిడికిళ్ళలు, యితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారని, ఈ ప్రాంతం మత్స్య పారిశ్రామిక గ్రామాలను మంచిపిటి పారిశ్రామికం ఏర్పాటుచేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ దాసరి పెరుమాళ్ళు ప్రసంగం

పథకం అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళు ప్రసంగిస్తూ, అలవర్త పోలీస్ ఆహార పథకంక్రింద సముద్రంలో చేపలు పట్టే పథకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం అవసరం. మత్స్యపారిశ్రామికులు అల్పకంగా, సాంఘికంగా పల్లెలో వెనుకబడి వున్నారు. ప్రభుత్వం మత్స్యపారిశ్రామికులను అందరితోపాటు అభివృద్ధికి తీసుకురావాలని కృషి చేస్తున్నదని అన్నారు.

పన్నాలకు ఇంధన స్థలాలు లక్ష 25 వేల పట్టాలు గోదావరి జిల్లాలో ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతం మత్స్య పారిశ్రామికులు కుమ్మరి అభివృద్ధి పనిచేయడానికి ప్రభుత్వం ఇంకా అనేక ఎత్తుకాలు అవసరమవుతున్నదని మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళు పేర్కొన్నారు.

అవనిగడ్డ ఎంపీపీ సమితి తరపున ఉపాధ్యక్షుడు శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు, నాగాయలంక గ్రామ సర్పంచ్ శ్రీ ఉప్పుల కుటుంబయ్య, దివిసీమ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీ పెదకాగు వీర రాఘవయ్యగార్లు మంత్రులకు పథకం సమర్పించారు.

సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ ఎ. జయరామారావు సమితి సాధించిన ప్రగతిని వివరించే వివరికను సమర్పించారు.

అప్లయిడ్ న్యూట్రిషన్ ప్రాజెక్టు అధికారి శ్రీ వీరాస్వామి ప్రసంగిస్తూరాష్ట్రంలో 700 మైళ్ల వున్న సముద్ర తీరంలో సాంకేతిక యాంత్రికులవల్ల అతంత అభివృద్ధిచే పలపర్తిగ్రామంలో పొందలేకపోయా మన్నారు.

ఈ ప్రాంతంలో మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి అనేక పథకాలు అమోదించబడినవి శ్రీ మందలి వెంకట కృష్ణారావు అమలు జరుపుకున్నారని అన్నారు.

కాసనసభ్యుడు శ్రీ మాల్లగడ్డ శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మెరైన్ బ్లాకుగా గుర్తించి అమలు జరుపుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

చేపల విత్తనాలకు దివిసీమలో కలం గిడ్డంగులను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. దివిసీమలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి ప్రపంచ దేశాలకు ఉపకరించగలదన్నారు.

ఇంకా శ్రీయుతులు అల్లిని సుబ్రహ్మణ్యం, పుంటా కృష్ణమూర్తి, కపిమూరి బోడేశ్వరరావుగార్లు దివిసీమ అభివృద్ధి పథకాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ తోట రామస్వామి ప్రసంగం

"మెరైన్ బ్లాక్‌కు ప్రాంతోత్సవం చేస్తూ రాష్ట్ర మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రసంగిస్తూ సదులు సముద్రంలో కలిసే ప్రదేశంలో చేపలు అధికంగా లభ్యం కాగలవని. సాధన సంపత్తి లేకపోవడం వల్ల మత్స్యపారిశ్రామికులు కష్టాలు అనుభవిస్తున్నారని, చేపలు ఎక్కడివున్నవో తెలుసుకునేందుకు విదేశాలలోని పడవలలో రాడార్ వుంటుందని, అంత అభివృద్ధి మనం చెందకపోయినా సముద్రంలో ఏ ప్రాంతంలో ఏ రకం చేప లభిస్తాయో మన వారు సర్వేచేస్తున్నారని చెప్పారు.

95 శాతం దేశంలో చేపలు ఆహారంగా తీసుకుంటున్నారని, ఇలాంటి పథకం ఆహార పథకంక్రింద రాష్ట్రంలో 61 పనిముట్లు ఎన్నిక చేసుకున్నామని, ప్రసంగ దేశాలు అడిగాది రూపాయలు ఈ పథకం క్రింద మనకు ఇస్తున్నాయని అన్నారు.

ప్రతి ఇంటికి కాయగూర విత్తనాలు ఉచితంగా పనిముట్లు అప్పుడు ఇవ్వాలని సూచించారు.

ప్రజలలో ఉత్సాహం లేకపోతే ఎన్ని ప్రణాళికలు పథకాలు రూపొందించినా ప్రయోజనంలేదని అన్నారు.

రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలను పేదలకు పంచడం జరిగిందని శ్రీ తోట రామస్వామి చెప్పారు. "పేదలకు అనేక రకాలుగా తోడ్పడుతున్నాము. పేదరికంచేవారికన్న అనేక రెట్లు పేదలు పనులు చేస్తున్నామని శ్రీ రామస్వామి గట్టిగా చెప్పారు.

దివిసీమ బృహత్తర ప్రణాళిక ఏదో ఒక రూపంలో అమలుజరపడానికి కృషి చేయగలనని అయన హామీ ఇచ్చారు.

ప్రభుత్వం తలపోసిన కార్యక్రమాలు అమలుకు ప్రతి ఒక్కరు కృషిచేస్తే దేశ స్వరూప స్వభావాలు మారిపోగలవని మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలలో 27 శాతం పథకం ఇవ్వడం వరకు ఇవ్వాలన్నారు.

అనంతరం పైస్థాయిక సభ్యులు జరిగాయి.

మైసూరులో మద్రాసు విద్యార్థులపై దుండగుల దాడి

మైసూరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెడతానని నెడుంజెళియన్ హామి

మద్రాస్, నవంబర్ 16 — మద్రాసు లా కాలేజి విద్యార్థులు ఇటీవల మైసూరు చూడడానికి వెళ్ళినప్పుడు, అక్కడివున్న అల్లరిగుంపు చారిష్టి దాడి చేసిందని ఆరోపించారు.

రాదాపు 100 మంది విద్యార్థులు వేడు ఊరేగింపుగా సైకిళ్ళేరియటి ఎదురు నడిచి వెళ్ళి విద్యా మంత్రి శ్రీ నెడుంజెళియన్‌ను కలుసుకొని అయనకు ఫిర్యాదు చేశారు.

దుండగులు చాముండీశ్వరి దేవాలయం వద్ద తమపై దాడి చేసి, బస్సులకు కట్టిన బ్యానర్లను చించివేసి బస్సులపై రాళ్ళు దుర్వారని విద్యార్థి ప్రతినిధులు అరోపించారు.

ఈ వివరాలను మైసూరు ప్రభుత్వ దృష్టికి తాను తీసుకువెళతానని శ్రీ నెడుంజెళియన్ వారికి హామి ఇచ్చారు.

'పార్టీలో సామరస్య సాధనకు ముఖ్యమంత్రి కృషి చేయాలి'

బీహార్ సంక్షోభంపై కొత్త కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సూచన

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉండి నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా శ్రీమతి అండాళమ్మ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 16 —

పార్టీ సభ్యులకు, మిశ్రమ మంత్రివర్గంలోని ఇతర భాగస్వామ్య పార్టీల మధ్య సయోధ్య ఏర్పరచి, తన పార్టీ సభ్యుల ఇబ్బందులు తీర్చడానికి ముఖ్యమంత్రి కృషిచేయాలన్న నిర్ణయాన్ని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పునరుద్ఘాటించింది.

బోర్డుసమావేశం ప్రధాని నివాసగృహంలో ఒక గంటకు పైగా సమావేశమై ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో జరిగే ఉప ఎన్నికలలో పోటీచేసే అభిమానకాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించింది.

ఉండి శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీమతి కె. అండాళమ్మను నిర్ణయించింది.

కాసనసభ్యులుగా వుండి మరణించిన ఎం. ఎల్. ఎ. సతీమణి శ్రీమతి అండాళమ్మ అమెకు ప్రత్యామ్నాయంగా శ్రీ గోకరాజు రంగరాజును నిర్ణయించారు.

నిలకడలు అడిగిన ప్రశ్నలకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. శర్మ సమాధానం చెబుతూ తమ పార్టీ యూనిటీ లేదా హరియూనిటీ అభ్యర్థిని సమర్థించవచ్చునని అన్నారు.

అధికార కాంగ్రెసు నాయకత్వం వహించిన బీహార్ మిశ్రమ మంత్రివర్గంలో ఆ రెండు పార్టీలు కూడా వున్నాయి.

హైదరాబాద్‌లో టెలిఫోన్ సౌకర్యాలు

జిల్లా మేనేజర్ రాయ్‌చౌదరి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16 — టెలి కమ్యూనికేషన్ పరికరాలు, కేబిల్స్ కొరతగావున్నా, టెలిఫోనులు కావలసినవారికి వెంటనందించే పన్నులుచేయడం వాస్తవమవుతున్నవని, దేశంలో కెల్లా హైదరాబాద్ నగరం వెయిటింగ్ లిస్టు చాలా తక్కువగా వున్నదని టెలిఫోన్సు జిల్లా మేనేజరు శ్రీ పి. కె రాయ్‌చౌదరి పత్రికాముఖంగా తెలియజేశారు.

తంతి తపాలా శాఖ వారోత్సవాల సందర్భంలో అయన ఒక విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, హైదరాబాద్ టెలిఫోన్స్ వ్యవస్థ బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించడానికి సిద్ధంగా వున్నదని అన్నారు.

బార్కిలర్, గోల్కొండ ప్రాంతాలలో భారీ ఎక్స్ఛేంజీలను నెలకొల్పడానికి సలహాను పేకరిస్తున్నట్లు శ్రీ రాయ్ చౌదరి పేర్కొన్నారు.

పవన్‌నగర్, సైదాబాద్ ప్రాంతాలలో రెండు భవనాలను నిర్మిస్తున్నట్లు అక్కడి అధునాతనమైన క్రాస్‌బార్ ఎక్స్ఛేంజీలను నెలకొల్పనున్నట్లు మేనేజరు తెలియజేశారు.

ముషీరాబాద్‌లో భవన నిర్మాణం పూర్తి అయినదని అయన పేర్కొన్నారు.

మద్రాసు, బొంబాయి ఢిల్లీలలో ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలు పనిచేయడం ప్రారంభించబడినవి అ నగరాలు ఒక దానితో మరొకటి 'ఇంటర్ లింక్' అయినాయని శ్రీ చౌదరి తెలియజేశారు.

సికింద్రాబాద్‌లోని టెలిఫోను ఆపరేటర్ కొయంబత్తూరి, మద్రాస్, బెంగుళూరుపూనా బొంబాయి, అహమ్మదాబాద్, సూరత్‌హుబ్లి న్యూఢిల్లీ, కలకత్తా ఆగ్రా, ఇండోర్, జబల్‌పూర్, నాగపూర్‌లలో టెలిఫోనులను నేరుగా డయల్ చేయగల ఎర్పాట్లు వున్నాయని ఈ పద్ధతిలో ఈ అల్పక సంవత్సరంలో అదనంగా 15 కేంద్రాలను వస్తాయి చేయగలమని తల్లా మేనేజరు ప్రకటించారు.

సైదాబాద్‌లో పెక్కు అంతస్థులగల భవన నిర్మాణం పూర్తికావస్తున్నదని. అందులో ఎర్పాటుచేసే ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలో అన్నినగరాలలోగల టెలిఫోనులను డయల్ చేయడానికి వీలవుతుందని అన్నారు.

మైసూరు లో మద్రాసు విద్యార్థులపై దుండగుల దాడి

మైసూరు ప్రభుత్వ దృష్టికి తీసుకవెడతానని నెడుంజెళియన్ హామి

మద్రాస్, నవంబర్ 16 — మద్రాసు లా కాలేజి విద్యార్థులు ఇటీవల మైసూరు చూడడానికి వెళ్ళినప్పుడు, అక్కడివున్న అల్లరిగుంపు చారిష్టి దాడి చేసిందని ఆరోపించారు.

రాదాపు 100 మంది విద్యార్థులు నేడు ఊరేగింపుగా సైకిళ్ళేరియటి ఎదురు నడిచి వెళ్ళి విద్యా మంత్రి శ్రీ నెడుంజెళియన్‌ను కలుసుకొని అయనకు ఫిర్యాదు చేశారు.

దుండగులు చాముండీశ్వరి దేవాలయం వద్ద తమపై దాడి చేసి, బస్సులకు కట్టిన బ్యానర్లను చించివేసి బస్సులపై రాళ్ళు దుర్వారని విద్యార్థి ప్రతినిధులు అరోపించారు.

ఈ వివరాలను మైసూరు ప్రభుత్వ దృష్టికి తాను తీసుకువెళతానని శ్రీ నెడుంజెళియన్ వారికి హామి ఇచ్చారు.

శ్రీమతి గాంధి జన్మదినోత్సవం

జాతీయ పౌరదినంగా జరపాలని విజ్ఞప్తి

కొచ్చిన్, నవంబర్ 16—నవంబర్ 19వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదినోత్సవ సందర్భంగా జాతీయ పౌరదినం జరపాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా శాఖ కన్వీనర్ శ్రీమతి లీలా దామోదర్ మేనన్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఇష్టదేవత సందర్భంగా ప్రధాని పరిపాలన పట్టిక పరిధిగా విరాళాలు సమర్పించాలని అమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తంతి – తపాల శాఖ

డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫు, కోస్టల్ రెయిల్ డివిజను ఎంపి అపీసు 10వ అంతస్తు సందపటి, మనాలీ టౌను, మద్రాసు-28 వద్ద మన్న కింద తెలుపబడిన "as is where is" కండిషన్‌లో కొనుగోలు చేయుటకు పిలువబడిన టెండర్లు 27-11-1970 తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు కోరబడుచున్నవి. టెండరు పారములు, షరతులు, రు. 6/-లు చెల్లించి పొందవచ్చును.

davp 711(77)/70

ముఖ్య ప్రకటన



AIR MARSHAL AGENTS (AJV) DELHI-31.

ప్రపంచంలోని 1971 మోడలు, కేవలం లక్షా ఎంబెడ్ కారు ఎంబెడ్ లెదర్ ప్రూఫ్, కలర్ ఫుటులో అందమైన కాలిఫోర్నియా కలిగిన ఎయిర్ మార్షల్ ట్రాన్సిస్టర్ ఇవ్వడం నెలకు రు.10/-లు వాయిదా పై అమ్మబడునవి. ధర రు. 260/-లకు తగ్గించబడినది. కొనుగోలుదారులు పూర్తి వివరాలు పంపిన వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి. తపాలా పార్సెలుద్వారా పంపబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 25694 / D3-60 Dt. 9-11-70

పిలువబడిన టెండర్లు ఈ క్రింద తెలుపబడిన పనులకు మొదటి, రెండవ మరియు మూడవ అరగాకికి చెందిన రిజిష్టర్డ్ కంట్రాక్టర్లవద్ద నుండి శ్రీ కాకినాడ, రహదార్లు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు 22-12-70 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవరకు తీసుకొనబడును. తరువాత అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	ఎస్టిమేటెడ్ ఇంజనీరు సి.డబ్ల్యు.డి. ఆర్ & బి	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకం పన్నుతో	కంట్రాక్టు కాలము
1.	విశాఖపట్నంవద్ద మద్రాసు-కలకత్తా రోడ్డు, పేవుడ్ హైవేను, 5 డైవర్షన్ రోడ్డు కి. మీ 8.650 నుండి 13.000 వరకు మెటలింగు చేయుట మరియు కాలరోడ్డు చేయుటకు	రు. 11 200	విశాఖ పట్నం	రు. 61.50	12 నెలలు మాత్రమే
2.	విశాఖపట్నంవద్ద మద్రాసు-కలకత్తా రోడ్డు, పేవుడ్ హైవేను 5 డైవర్షన్ రోడ్డు కి. మీ. 13.000 నుండి 18.560 వరకు మెటలింగు చేయుటకు మరియు కాలరోడ్డు చేయుటకు	రు. 14,200	విశాఖ పట్నం	61.50	రోజు

పెండరు పారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు సి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి, కాకినాడ సర్కిలు. కాకినాడవారికి పెండరు షెడ్యూలు ఖరీదు "III Other Remittances" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ అండ్ బి విశాఖపట్నం వారి ఎక్కౌంటులో చెల్లించిన చలానాతో అందవలెను 8.12.70 సాయంత్రం 5 గంటలలోపున చేరునట్లు పంపవలెను.

పెండరు షెడ్యూళ్ళు 14.12.70 నుండి 10.12.70 వరకు ఇవ

"లేనమ్మకు లేకపోగా ఉన్నమ్మకే వాయనం"

ధోరణి బ్యాంకులు వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శి విమర్శ

అమలాపురం, ముమ్మిడివరం తాలూకాల కాంగ్రెస్ సంస్థలకు కార్యవర్గాల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం నవంబరు 16—

బ్యాంకుల జాతీయకరణ రాజకీయ ప్రయోజనాలకే జరిగినట్లు రుజువవుతున్నదని, "లనమ్మకు లేకపోగా ఉన్నమ్మకే వాయనం" అనే ధోరణిలో అవి వ్యవహరిస్తున్నాయని మొన్న ఇక్కడ రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి విమర్శించారు.

పేదలకు రెండు వేల రూపాయలుకాని కర్తలు సమంతటమైన కర్తగా ఏర్పడి అంతకు తక్కువకాని డబ్బును కొనుక్కోవలసిందే బ్యాంకుల అప్పు లభించడం లేదని కాని, పెద్ద పెద్ద దొంగ్యాములకు ప్రాంతర్లు కొనుక్కునేందుకు అప్పులు లభిస్తున్నాయని. పేదవారికు ఈ బ్యాంకులు ఏమీ ఉపయోగకరంగా లేవని ఆయన అన్నారు.

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం, ముమ్మిడివరం తాలూకాలకు చెందిన ప్రతిపక్ష కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఇక్కడ జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ మేటేటి ఎర్రరాజు అధ్యక్షతన జరిగినది.

సమావేశానికి రెండు తాలూకాల నుండి అత్యధిక సంఖ్యలో ఉత్సాహవంతులైన యువకులు వ్యవస్థంత్ర సమస్యార్థనలో పర్యవసించి కోల్పోయిన సంస్థా కాంగ్రెసు అభిమానులైన కార్యకర్తలు. పెద్దలు పాల్గొన్నారు.

ప్రముఖ కార్యకర్త శ్రీ శ్రీపాద కర కృష్ణమూర్తి వ్యాఖ్యానం జరిగింది.

రైతు ఎదిరికి ఇదివరకటికంటే ఇప్పుడు చాలా అధ్వాన్నమయినదని. సామాన్య రైతు అప్పులలో మునిగి వున్నాడని శ్రీ బాలిరెడ్డి తమ ప్రసంగంలో విమర్శించారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. వి. యస్. కొండయ్య ప్రసంగిస్తూ కాంగ్రెసులో పేర్కొడి దీపిక ప్రచారం వల్ల దేశ రాజకీయాలలో చాల ముఖ్యమయిన మార్పు రాబోతు చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బయ్య మాట్లాడుతూ కాంగ్రెసు కార్య

పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం

రాయలసీమ నుంచి ప్రారంభమవుతుందని రెవిన్యూ మంత్రి వెల్లడి

కాకినాడ నవంబరు 16—రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ నెల తొమ్మిదవ తేదీ రాత్రి కిరాయిరం తాలూకా గొల్లప్రోలులో జరిగిన రైతుల సభలో మాట్లాడుతూ భూముల సర్వాలకు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని మీదట అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో అమలుజరుపుతామని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తారని చెప్పారు.

వ్యవసాయ పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలు వున్నాయని అయన అన్నారు. గొల్లప్రోలు మిర్చి పండే ప్రాంతంగా పేరుపొందినదని. ఈ ప్రాంతంలో పండే మిర్చి పంటను దాచిపెంచి తమ రిత్యే పప్పులను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చునని. మిరపకాయల నుంచి మాంసం తయారుచేసే కార్యక్రమాన్ని ఇక్కడివారు చేపట్టవచ్చునని రెవిన్యూ మంత్రి సూచించారు. పరిశ్రమల్లో మిర్చి మంచి గిరాకి వున్నదని అయన చెప్పారు

ఎకరం రిజర్వాయర్ కోసం మాజీ శాసన సభ్యుడు పర్లీయ దుర్గవేట గోపాలరావు చేసిన కృషిని రెవిన్యూ మంత్రి ప్రశంసించి ఈ రిజర్వాయర్ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినప్పటికి కేంద్ర ప్రభుత్వం దానిని ఎరిగిలిస్తున్న కారణాన అది కార్యరూపం దాల్చలేదని చెప్పారు

తరువాత రాష్ట్ర దేవాదాయ దిగ్మాదాయ సంస్థల శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు మాట్లాడుతూ ధర్మ ప్రచారాన్ని ప్రజలచేతనూలన్ని ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎరిగిలిస్తున్నదని ప్రజలలో ధర్మ ప్రచారం చేయడానికి ప్రచారకులను నియమించడం జరుగుతుందని చెప్పారు గ్రామంలోని దేవాలయాల పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరు అవుతాయని అయన హామీ ఇచ్చారు.

మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ గోదావరి జిల్లాలను పరిశ్రమలకు మళ్ళించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని చెప్పారు. సమాజంలో వెనుకబడిన వర్గాల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న విధాన పథకాల గురించి వివరించారు.

రంగారావు మెడికల్ కాలేజి పాలక మండలి అధ్యక్షులు శ్రీ పి. వి. యస్. రాజు శ్రీ ఆ. వెంకయ్యలు ప్రసంగించారు.

తొలత గొల్లప్రోలు గ్రామ సర్పంచ్ శ్రీ పి. సూర్యారావు అందరినీ స్వాగతం చెప్పారు. కాకినాడ్యుడు శ్రీ పర్ల సూర్యనారాయణమూర్తి వందనసమర్పణ చేశారు

'ఆశువు, సమయ ప్రాగల్భ్యంవారిసొమ్ము'

కాకినాడ సభలో తిరుపతి వేంకట కవులకు నివాళులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 16—"తిరుపతి వేంకట కవులు వాఙ్మయచిత్రమయిన పద్యాలను రసవంతంగా రచించారు. వారు సంస్కృతి నాటకాలను అనువదించినప్పుడు బాడా భావం చెడిపోయలేదు. ఆశువు, సమయ ప్రాగల్భ్యం వారి సొమ్ము" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖాధ్యక్షులు డాక్టరు దివాకర్ల వేంకటావధాని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి-హైదరాబాద్ వారి ఆధ్వర్యాన మొన్న ఇక్కడి రంగరాజన మందిరంలో జరిగిన సభలో అభిప్రాయపడ్డారు.

సభకు పి. ఆర్. గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య రావు అధ్యక్షత వహిస్తూ "మహాకవులు ఇచ్చిన సలహాలు సందర్భించిన ప్రదేశాలు తీర్థయాత్రాస్థలములు. మహాకవుల సమాధులు మహా సమావేశాల స్థానం" అని అభివర్ణించారు.

సాహితీ సమాఖ్య కార్యదర్శి శ్రీ జ్ఞానానంద కవి తొలుత స్వాగతం ఎలుగెత్తుతూ తెలుగువారి ఇంటింటను కవితను మొలిపించిన తిరుపతి వేంకటకవుల ప్రసన్న కవితా రీతులను వివరించారు.

శ్రీ బులుసు వెంకటేశ్వర్లు తిరుపతి వేంకటకవుల మైత్రి వాగ్దానాలను తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

జాతీయ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ చక్కపల్లి సీతారామమూర్తి తిరుపతి వేంకట కవులు కవిత్వానికై పుటి కవిత్వంలో నే సందర్భించి, కవిత్వంకోసమే మరణించారన్నారు.

శ్రీమాన్ కరభాష్యం అప్పలాచార్యులు గాంధీ స్వరాజ్యం తెచ్చి ప్రజలకు ఇచ్చినట్లే తిరుపతి వేంకట కవులు కవితను తెలుగు వారికి ఇచ్చారన్నారు.

శ్రీ ఎన్. వేంకటస్వామి నాయుడు వారు ప్రాచీన నవీన కవితకు వారధివంటి వారని, ప్రాచీన కవితకు తిరతభాష్యం, నవీన కవితను నాందీవాచకం వలికారని అభిప్రాయపడ్డారు.

శ్రీ ఆర్. ఏకాంబరాచార్యులు రాజాస్థానాలలోవున్న కవితను ప్రజలలో తీసికొని వచ్చిన కీర్తి తిరుపతి వేంకట కవులదేనని, అవధాన విద్య ఇక్కడ కవితో ప్రారంభమయినదని చెప్పారు.

పద్మశ్రీ పోమంచి సూర్యనారాయణశర్మ, ఇంతులూరి సుబ్బరాజు, పోమంచి అనంత పద్మనాభశాస్త్రి, నిమ్మగడ్డ శివప్రసాద్ తిరుపతి వేంకట కవుల గురించి ప్రసంగించారు.

శ్రీ పి. వి. కృష్ణారావు వందన వాచకంతో సభ ముగిసినది.

విజయవాడలో నాటక ప్రదర్శన

శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ నవంబరు 16— శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన ప్లానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం రిజిస్టరు థియేటర్ (హైదరాబాదు) వారు "మహమ్మదీయ దీపిక్లుగ్లకి" నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీ చో తమిళ మాతృకకు శ్రీమతి మంచికంటి సమన్వయ అనువాదం చేశారు.

అరుదైన సమాజ స్వరూపాన్ని వైవిధ్యకలిగా చూపి ఈ నాటకాన్ని శ్రీ ఎం. అకృష్ణ దర్శకత్వంలో శ్రీ మంచికంటి సత్యనారాయణ ప్రభృతులు ప్రదర్శించారు.

రాదావు 2-40 నిమిషాలపాటు ఏమాత్రం సడుగు తెలుకుండా నాటకాన్ని రక్తకట్టించడంలో నటీనటులు కృతకృత్యులయారు.

ముఖ్యంగా తుగ్లక్‌గా శ్రీ సత్యనారాయణ, తుగ్లక్ అనుచరుడుగా శ్రీ రామగోపాల్ నటన మిక్కిలి ప్రతిభావంతంగా వున్నది.

తమిళం నుంచి స్వీకరించినవనరం లేకుండా తెలుగులోనే స్వతంత్రంగా ఇటువంటి ప్రయోగాత్మక నాటకాలు వస్తే ఎంతో బాగుంటుందని నాటకం చూసిన ప్రేక్షకులు అభిప్రాయం వెలిబుచ్చారు

నెల్లూరు తిప్పరాజు వెంకటసుబ్బయ్య పంతులు "కళ్యాణసదన్"కు జిల్లా కలెక్టర్ శ్రీ యం. యస్. వీరరాఘవన్ ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

విశాఖ పట్టణానికి "సిటీ పోలీసు" విధానం

అవసరమని జిల్లా పోలీస్ క్లబ్ ప్రారంభోత్సవ సభలో ఐ. జి. పి. శ్రీ ఆత్మాజయరాం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, నవంబరు 16—

విశాఖపట్టణం అభివృద్ధి చెందుతున్నదని, కాబట్టి దానికి "సిటీ పోలీసు" విధానం అవసరమని ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మా జయరాం అన్నారు.

పోలీసు ఆఫీసుకు నివాస వసతి కల్పించడానికి అక్షి రూపాయల ఖర్చుతో సూర్యాబాగ్‌వద్ద నిర్మించిన విశాఖజిల్లా పోలీస్ క్లబ్‌ను విప్పి అయన ప్రారంభోత్సవం చేశారు.

పోలీసు బలగాలకు కనీస గృహవసతి కల్పించాలని. హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ; కర్నూలు వంటి పట్టణాలలో పోలీసువారికి మంచి గృహవసతి ఏర్పాటు కావడం కనీసావశ్యంగా వుందని అయన అన్నారు.

కోవరేటివ్ హౌసింగ్ సొసైటీలను పోలీసువారు కలిగియున్నారని. విశాఖపట్టణంలో గృహ సమస్య తీవ్రంగా వుందని ప్రజల సహాయ సహకారాలతో పోలీసువారు ఈ భవనం నిర్మించుకోగలిగారని అయన చెప్పారు.

సామాజిక సంక్షేమం నిమిత్తం పోలీసు బలగాలు ఎప్పుడూ అయినా, ప్రజా సహకారం లేకుండా స్వల్పమైన పోలీసు బలగం తన పరిధిని నిర్వహించడం కష్టసాధ్యమని అయిన తెలియజేశారు.

వేడు దేశంలో కొన్ని గ్రామాలు శాంతి భద్రతలను సరిగా చేస్తున్నాయని. ప్రస్తుత సామాజిక వ్యవస్థలో పోలీసువారు తమ కర్తవ్యాలను నిర్వర్తించడం కష్టంగా తయారైందని అయిన చెప్పుకొచ్చారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన హిందూస్థాన్ షిప్ యార్డ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. కాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, పోలీసులకు వస్త్రమైన సేవలు, గృహ వసతి పోలీసుల పిల్లలకు ఉచిత విద్యాది కనీస సౌకర్యాలు కలుగజేయడం వల్ల వారు తమ పనులను ఏకాగ్రతతో నిర్వర్తించగలరని అన్నారు

1962 లో అఖిలభారత పోలీస్ కమీషన్ నియమించబడింది. ఈ 68 సంవత్సరాలలో దేశంలో ఎన్నో మార్పులు కలిగాయి, కాబట్టి కొత్తగా పరిశీలన కమీషన్ వేయవలసిన అవసరమున్నదని అయిన సూచించారు కల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్యన్ తూర్పు రేంజి డి. ఐ. జి. శ్రీ పి. వి. కృష్ణమాచార్యులు. ఈ భవనం త్వరితంగా నిర్మించడానికి చేసిన కృషిని శ్రీ చెట్టి ప్రశంసించారు

ఈ సందర్భంగా ఒక సూపెనీర్‌ను డి. ఐ. జి (సి. ఐ. డి) శ్రీ ఎం. వి. నారాయణరావు విడుదల చేశారు.

ఈ సూపెనీర్‌కు అడ్వర్టైజ్‌మెంటు యివ్వడం ద్వారా భవన నిర్మాణానికి అవసరమైన ధనం దాదాపు సంపాదించబడింది.

పోలీస్ క్లబ్ బహుమతి ప్రదర్శనల ఆర్గనైజింగ్ సంఘాన్ని శ్రీ నారాయణరావు అభినందించారు. మాజీ రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. ఎస్. దత్ సభికులకు స్వాగతం పలికారు

కమిటీ కోశాధికారి శ్రీ కె. రామకృష్ణారావు ఆహ్వానితులకు వందన సమర్పణ గావించారు.

కాకినాడలో ముగ్గురు రాష్ట్ర మంత్రులకు పౌర సన్మానం

కాకినాడ, నవంబరు 16—రాష్ట్ర మంత్రులు సర్వశ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, రుద్రరాజు రామలింగరాజు, యస్. ఆర్. ఎ. యస్. అప్పల నాయుడుగారకు తూర్పు తొమ్మిదవ తేదీన ఇక్కడ పౌర సన్మానం జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. వెంకట రమణమూర్తి రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డికి మునిసిపాలిటీ తరపున సన్మానపత్రం సమర్పిస్తూ కాకినాడ మునిసిపాలిటీకి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేటట్లు చూడవలసిందని కోరారు.

మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజుకు సమర్పించిన సన్మానపత్రంలో మెయిన్ రైల్వే లైను కాకినాడమీదుగా మళ్ళించేటట్టు చూడవలసిందని. పేరాజంక్షన్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఒవరు బిడ్జి రైల్వే అధికారులు నిర్మించేటట్టు వారికి సలహా చెప్పవలసిందని, ఇక్కడి కల్యాణ మండపాన్ని నిర్మించాలని, సముద్రరేవును అభివృద్ధిచేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ అప్పలనాయుడుకు సమర్పించిన సన్మాన పత్రంలో సముద్రతీరంలో పెద్ద వారి కాలవలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తమకు సమర్పించిన సన్మానపత్రాలకు జవాబు చెబుతూ మునిసిపాలిటీకు తమ అప్పులను తగ్గించుకొనితద్వారా ఆర్థిక వనరులను పెంచుకోవడానికి ప్రయత్నించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరి అక్కడకు అయిన విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ రాజమండ్రిలో కల్యాణ మండపాలు ఎర్పాటు అవుతాయని మంత్రి శ్రీ రామలింగరాజు అన్నారు. కాకినాడ రేవు అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా కృషి జరుగుతున్నదని అయన చెప్పారు. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ పి. రామలింగరావు వందన సమర్పణ చేశారు.

1972-73 లో గుంటూరు జిల్లాలోని అన్ని గ్రామాలలో మంచినీటి పథకాలు ఆమలు పరచే నిమిత్తం వాటర్ బోర్డును ఎర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించేటట్లు కోరుతూ తీర్మానం.

విపణి వీధి

మిలియన్ మార్కెట్

విజయవాడ, నవంబర్ 16—

వెండి 1 కిలోగ్రాం	565.00
10 గ్రాములు	5.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	700.00
పాలకొల్లులో	660.00
అమలాపురంలో	640.00

(ధాన్యం కొత్తవి)

అక్కుంట్లు 100 కి. గ్రా.	—
వెంబర్లు	—

బియ్యం

అక్కుంట్లు (కొత్తవి) 100 కి. గ్రా	98.00
వెంబర్లు (కొత్తవి)	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు (కొత్తవి)	130.00
పెసలు (కొత్తవి)	106.00
శనగలు (దేశవాళి)	106.00
వేరుశనగకాయ	126.08
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	425.00

హైదరాబాద్ ధరవరలు

(ధరలు 100 కి. గ్రా. లకు)

హైదరాబాద్ నవంబర్ 16—శ్రీ కె. అయ్యప్పదాస్ రామ్ అండ్‌కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింద ఇవ్వబడినవి. ఫోన్: నెం. 43080.

తెల్లజొన్నలు	88.00	92.00
దప్పిజొన్నలు	40.00	42.00
పచ్చజొన్నలు	50.00	54.00
సమపు	340.00	345.00
కందులు	220.00	230.00
చిన్న కందులు	100.00	110.00
ఎర్ర కందులు (చిన్నవి)	90.00	106.00
పెసలు	102.00	106.00
మినుములు	100.00	115.00
శనగలు	37.00	38.00
బెల్లం	80.00	100.00
పల్లీలు	40.00	42.00
వైదులు	41.00	42.00
మొక్క జొన్నలు	46.00	48.00
మిరపకాయలు	470.00	520.00
దింతపండు	200.00	245.00
ఎర్రగడ్డలు	145.00	150.00
ఉల్లిగడ్డలు	28.00	34.00
గోధుమలు	115.00	116.00
ఎర్రగోధుమలు	—	—
బర్మమలు	146.00	148.00
నువ్వులు	190.00	230.00
ఇలాతిపలుకులు	220.00	240.00
ఆముదాలు	145.00	147.00
పెద్ద కందిపప్పు	280.00	280.00
చిన్న కందిపప్పు	182.00	188.00
పెసరపప్పు	155.00	172.00
మినపపప్పు	140.00	148.00
శనగపప్పు	116.00	118.00
నిరిశనగపప్పు	118.00	120.00
రవియాడ	230.00	210.00
ఇలాతికాయ	112.00	116.00

కాకినాడలో 350 గొలుసుల కాపుసారాజప్తు : ఇద్దరి అరెస్టు

కాకినాడ, నవంబరు 16—అబ్కారీశాఖ సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. రాజేశ్వరరావు ఈ నెల 11 వ తేదీన ఇక్కడి పక్క నారాయణపురంలో జరిపిన దాడిలో 350 గొలుసుల కాపుసారాయిని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టుచేశారు. మూడవ అంతెండెంటు అబ్కారీశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంటు శ్రీ హరిపదన్ లాల్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. చిన్నారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. మహీద్ తోడ్పాటుతో ఈ దాడి జరిపారు.

అయిదు నక్సలైట్లు కూడిన ప్రజాధిక్ పీపుల్స్ మెంబర్స్ ప్రతినిధివర్గం కలకత్తానుంచి నవంబర్ 16 వ తేదీన మద్రాసు చేరుకున్నది.



టివియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగించేయటానికే కాదు, విశిష్టతమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతీ టైరూకు ట్రెడ్‌ను పరులుచేసే ఇసుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తమంతట తాము స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటే మీరు వెచ్చించే ప్రతీ ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు-కోయంబత్తూరు-మదురై-మదరాసు- మధుక్కోట్టై-సేలం-శికిందరాబాదు-తిరువన్నేరి-విజయవాడ

TVS మీరు టివియస్ కొనేటప్పుడు

బొడగట్లపల్లిలో పండితుని కొలదర్శం

అమలాపురం నవంబర్ 16— "గణక ప్రక్ష పార్వభౌమ" "దైవజ్ఞమార్తణ్డ" శ్రీ పిఠాపురి సుబ్రహ్మణ్యశాస్త్రి పేరిన తెలిసిన పొడగట్లపల్లిలో తమ స్వగృహమందు కాలధర్మంచేందారు.

అయిన పిఠాపురం మహారాజావారి ఆస్థాన పండితులుగా పనిచేశారు.

తమ తండ్రిగారితో కలసి పంచాంగం చేస్తూ ఆయన దగ్గరగా అయిన ఎందాంగాలను రచిస్తున్నారు.

అయినకు భార్య ఇద్దరు కుమారులు. నలుగురు కుమార్తెలు. 12 మంది మనుమలు 11 మంది మనుమరాండ్రు, 12 మంది మునిమనుమలు తొమ్మిదుగురు మునిమనుమరాండ్రు వున్నారు.

ఆకాశవాణి

బుధవారం నవంబర్ 18

విజయవాడ

(357 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి సంగీతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌వార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాదువార్తలు 9.00 ప్రసారసమాప్తి, మ॥ 12.05 చిత్రతరంగిణి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 వనితావిపంచి, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 శ్రీధర్ కుమారి 5.55 నాటిక నాటకములు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలితసంగీతం, 6.25 వ్యవసాయదారులకు వారా ప్రసారం, 6.30 జానపదగేయాలు, 6.45 వెలుగుబాట 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంట పేరుమలు, 7.45 యువభారతి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 9.45 లలితసంగీతం, 10.30 జాతీయ గీతం, ప్రసారసమాప్తి

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.25 వందేమాతరం, 6.30 భక్తి సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతం జగన్నాథరావు, 7.40 శ్రద్ధపకనం, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 మంచాల జగన్నాథరావు, 12.05 చిత్రసీమ, 12.20 హిందీ పాఠం 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 ప్రసారవిశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం, 8.15 జానపద గేయాలు 8.30 వార్తాస్రవంతి, 8.45 లలితసంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 నడుస్తున్నచరిత్ర 9.45 చిత్రసీమ 10.00 నాగార్జునకొండ రిపోర్టులో యాసకం

10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 జగన్నాథ మన ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

238 మీ (1060 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగమసంగీతం 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 విజయవిద్యాసుడు. 7.00 యువభారతి, 9.00 చిత్రపటలేఖ 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జగన్నాథమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

410.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 వేటి కార్యక్రమం వివరణ. 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సంగీతామృతం. 7.15 తమిళంలో వార్తలు, 7.30 వయోలిన్, వ్యాదనం, 8.45 వేణుగీతం విడుపు, 9.15 గీతమంజరి, 10.30 మధురగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు. 12.30 వయోలిన్, మ॥ 1.00 స్త్రీలకు, 1.30 చిత్రగానం, 1.45 వాద్యగోష్ఠి సా॥ 5.30 కార్మికుల కార్యక్రమం, 6.45 చిత్రగానం 7.15 తమిళంలో వార్తలు, 7.35 వ్యవసాయదారులకు, 8.00 నాటిక, 8.30 రెండిందర్ కొత్త గేయాలు. 8.45 వాద్యసంగీతం, 8.55 ఈ మానవుడు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.40 రూపకం, 10.00 చిత్రగానం, 11.00 జగన్నాథమన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతం మంజరి. 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు 6.30 జీవితేచ్ఛ నాటిక. 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఇలయ భారతం, 8.4 హిందీలో వార్తలు 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 స్పాట్‌లిట్ 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 ప్రసారసమాప్తి.

చేనేత వస్త్రాల అమ్మకాలపై రిబేట్ చెల్లింపు

కొనసాగించాలని చేనేత బోర్డు సిఫార్సు

తిరువేంద్రపురం నవంబరు 16— చేనేత వస్త్రాల అమ్మకాలపై ఇప్పుడు ఇస్తున్న రిబేట్ ను కొనసాగించాలని అఖిలభారత చేనేత పరిశ్రమల బోర్డు మొన్న ఇక్కడి అంగిన బోర్డు 32వ సమావేశంలో ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అంతకు ముందు కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ అఖిలాది గ్రామాలకు ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నాడు.

కేంద్ర సహకార బ్యాంకులతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్కువగా చేనేత పరిశ్రమల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని సమావేశం సిఫార్సు చేసింది.

చేయగూతతో పరమగ్రామాలను చేరాలన్న అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తం చేసింది

రైలు రసీదులను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేసే ధరలకు నియంత్రణ లేదని భావించింది. సమావేశంలో కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. ఇ. బాలరామ్ స్పెషల్ కమిషనర్, బోర్డు చైర్మన్ శ్రీ ఎం ఎ. రంగస్వామి ప్రసంగించారు.

కార్మిక స్నానంలో వ్యక్తి మరణం

రేసర్లె నవంబరు 16— మొన్న కార్మిక పండుగ ఏకాదశి పోటీలారంగాడు పెనుమూడి పిల్లల పండలాది యాత్రికులు కృష్ణా దిలో పవిత్రమానం స్నానం చేశారు.

అందులో ధూపం సుందరి (60) అనే వేతల్లె వాస్తవ్యురు ప్రమాదవశాత్తు కృష్ణా పుష్కరాలు రంగిట్రోఫీ మ్యాచ్ తమిళనాడు ఇటు కేరళ జట్టును ఇన్నింగ్స్ 130 పరు

క్రీడాభిరామం

ఇరాన్ తాజ్ క్లబ్ జట్టుకు డి. సి. ఎమ్. ట్రోఫీ

ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుపై 3-1 గోల్స్ తేడాతో విజయం

న్యూఢిల్లీ, నవంబర్ 16—

ఇరాన్‌కు చెందిన తాజ్ క్లబ్ జట్టు ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టును ఓడించి డి. సి. ఎం. ఫుట్‌బాల్ ట్రోఫీని గెలుచుకున్నది.

నిన్న ఇక్కడ జరిగిన ఫైనల్ మ్యాచిలో ఇరాన్ జట్టు మూడు గోల్స్ చేయగా, ఆంధ్ర పోలీస్ జట్టు ఒక గోలు మాత్రమే చేయగలిగింది.

ఆట సగం అయిన తరువాత రెండు నిమిషాలకు గోల్ చేసి పోలీస్ జట్టులో మెయిన్ తమ జట్టుకు ఆధిక్యం సంపాదించారు.

తాజ్ క్లబ్బు జట్టులోని హోరిల్ ఆట 34 వ నిమిషంలో చేసిన గోల్ తో స్కోరును సమం చేశాడు.

ఆట ఆరవ 15 నిమిషాలలో జరిగిన తీవ్ర పోరాటంలో తాజ్ క్లబ్బు జట్టు ఆంధ్ర పోలీస్ జట్టు జట్టుపై విజయం సాధించింది.

కేరళపై తమిళనాడు విజయం

తెల్లిచెరి, నవంబర్ 16 — దక్షిణ మండలం రంజీట్రోఫీ మ్యాచిలో తమిళనాడు జట్టు కేరళ జట్టును ఇన్నింగ్స్ 130 పరుగుల తేడాతో ఓడించి ఎనిమిది పాయింట్లు సాధించింది.

కేరళ మొదటి ఇన్నింగ్స్ స్కోరు 92 పరుగులకు సమానంగా 380 పరుగులు చేసి డిక్లేర్ చేసిన తమిళనాడు జట్టు కేరళ జట్టును రెండవ ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌటు చేసింది.

తమిళనాడు జట్టులోని కుమార్ అయిదు వికెట్లు, వెంకట రాఘవన్ మూడు వికెట్లు తీసుకున్నారు.

కేరళ జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ మారి గోపాలకృష్ణన్ 42 పరుగులు చేశారు

స్కోరు వివరాలు :

కేరళ మొదటి ఇన్నింగ్స్ 92, తమిళనాడు మొదటి ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్లకు 380 కేరళ రెండవఇన్నింగ్స్ 144.

హరియానాపై ఢిల్లీ గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 16 — ఉత్తర మండలం రంజీట్రోఫీ మ్యాచిలో ఢిల్లీ జట్టు హరియానా జట్టును 74 పరుగుల తేడాతో ఓడించాడు.

స్కోరు వివరాలు : ఢిల్లీ 236, ఎనిమిది వికెట్లకు 115. హరియానా 174. 158.

నిరంజన్ మెహతా సెంచరీ

బొంబాయి: నవంబర్ 16— గుజరాత్‌తో రంజీట్రోఫీ మ్యాచి ఆడుతున్న బొంబాయి జట్టు అత్యధిక పాయింట్లు సంపాదించే అవకాశం కోల్పోయాడు. బొంబాయి బౌలర్స్ గుజరాత్ జట్టును మలభంగా అవుట్ చేయలేకపోయారు.

నిరంజన్ మెహతా అవుట్ కాకుండా చేసిన 124 పరుగులతో గుజరాత్ జట్టు పటిష్టంగా నిలిచింది.

రెండవరోజు ఆట ముగిసే సమయానికి గుజరాత్ జట్టు అయిదు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది.

గోపాలపట్నంలో 300 పూరిపాకలు పరశురామప్రీతి

విశాఖపట్టణం నవంబరు 16— విశాఖపట్టణానికి సమీపంగావున్న గోపాలపట్నం గ్రామంలో 300 పూరిపాకలు పరశురామప్రీతి అయ్యాయి.

గత బుధవారంనాడు జరిగిన ఈ అగ్ని ప్రమాదం వలన 400 కుటుంబాలవారు నిరాశ్రయులయారు.

ఇందువలన రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది. ప్రాణహాని జరగలేదు.

జాతీయ భారత మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ దేశంలో స్త్రీ జనోద్ధరణం ఎట్లు అవసరమో వివరించారు

కృతజ్ఞత

మా 'ఒకే కుటుంబం' చిత్రం

విజయవాడ లవుట్ డోర్ షూటింగు విజయవంతంగా జరగడానికి మాతో అన్నివిధాల సహకరించిన అరిస్టులకు టెక్నీషియనులకు, విజయవాడ పౌరులకు, పుర ప్రముఖులకు, పోలీసు సిబ్బందికి, పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటు వారికి, దేవాదాయ ధర్మదాయ శాఖ వారికి, శ్రీ దురాశలేశ్వరస్వామి దేవస్థాన సిబ్బందికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

—వి ఆర్ట్ థియేటర్స్
మద్రాసు-24

ఆశ్చర్య మేమీ లేదు!
ఎందు వల్లనంటే, పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా తమ ఖాతాదారులందరికీ సవిస్తరమైన బ్యాంకింగ్ సేవా సౌకర్యాలను స్టేట్ బ్యాంక్ అభింపజేస్తుంది. స్టేట్ బ్యాంక్‌లో ఖాతా ఉంటే, మీ బ్యాంకింగ్ అవసరాలన్నీ ఒకేచోట మీకు లభ్యమౌతాయి. నగరాలలో, పట్టణాలలో మరియు గ్రామాలలో స్టేట్ బ్యాంక్ అనేక కార్యాలయాలను కలిగియుండటంవల్ల, వాటిలో ఒకటి మీకు సౌలభ్యమైనచోట తప్పక ఉండితీరుతుంది.

స్టేట్ బ్యాంక్—మిక్కిలి చిన్న వారికి కూడా సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్

AIYARS-S. 155 TL

కిర్లోస్కర్ ఎంజిను

ఒకదానిని బ్యాంక్ లోన్ సహాయముతో తీసుకోండి



కొద్దిపాటి డబ్బును చెల్లించండి మిగిలినదానిని బ్యాంకువారు అప్పుగా తీరుస్తారు.

మీ దగ్గర్లోని కిర్లోస్కర్ వారి ఉత్పత్తుల వ్యాపారి ఈ విషయంలో మీకు మంచి చెడ్డలు చెప్పి సహాయపడును.

Kirloskar

ఉత్తమమైన డీసెల్ ఎంజిన్ల ఉత్పత్తిదారులు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (ఇండియా)

Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3

Tom & Bay-KO-7085-TL

కార్తికేయ వైద్యశాల

Karthikeya Vaidyasalai,
PALNI P.O. (Tamil Nadu)

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor : Narla Venkateswara Rao.